

## కొండగట్టు హనుమాన్ జయంతి ఆదాయం రూ. కోటి 66,88,320

2లో




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 05, ఏప్రిల్ 2026 | 16 పేజీలు


## వివక్షల నడుమ








# పోరాటం

- భూగర్భ గనుల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఆరోగ్య భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు
- యాజమాన్యం నిర్లక్ష్యం, ప్రభుత్వ వివక్ష ఆరోపణలు
- సింగరేణి ఆర్‌జీవన్, టూలో సౌకర్యాల కోసం కార్మికుల డిమాండ్లు

2 లో

గోదావరిఖని ,ప్రభాతవార్త: సింగరేణి ఆర్‌జీ (వన్) (టూ) ఏరియాల్లో బొగ్గు గని కార్మికులు ఈ వేసవిలో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. ఇప్పటికే కఠినమైన పనిగా పేరుగాంచిన భూగర్భ గనుల్లో పని చేయడం, ఇప్పుడు అధిక ఉష్ణోగ్రతల కారణంగా మరింత క్లిష్టంగా మారింది. గనుల లోపల గాలి ప్రసరణ సరిగా లేకపోవడం, వేడి పెరుగు తుండటంతో కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గంటల తరబడి భూగర్భంలో పనిచేయాల్సి రావడం వల్ల శరీరంలో నీరసం పెరిగి, శక్తి తగ్గిపోతుంది. అయినప్పటికీ జీవనోపాధి కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వేసవి ప్రభావంతో కార్మికుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి.

## అపర అయోధ్యలో.. రాములోరికి చంద్రరథోత్సవం..



రథమెక్కిన కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపి ఈటల, కాంగ్రెస్ నేత ప్రణవ్.. బారులు తీరిన భక్తజనం..

2 లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అపరఅయోద్యగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగం గా, 11వ రోజు సీతరామ చంద్రస్వామి సాక్షాత్తు త్రేతాయుగంలో బ్రాహ్మణ రూపంలో వచ్చి, పుట్టు మచ్చలు కల్గిన రాములోరి ఉత్సవ మూర్తులను ఆలయంలో బహుకరించిన విషయం విధితమే. ప్రతి యేట సాక్షాత్తు రామ చంద్ర ప్రభు ఇచ్చిన ఉత్సవ మూర్తుల ను, చంద్ర రథోత్సవం (పెద్దరథం)పై సప్తవర్ణాల పుష్పాలతో దేదివ్యమానంగా అలంకరించిన శ్రీ సీతరామలక్ష్మణ మూర్తులను రథంపై ఉంచుతారు.





### ప్రతి ఇంటి నుండి

## కచ్చితమైన వివరాలు సేకరించాలి


- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్.. మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి
- ఇంటింటి సర్వే చేసి ఓటర్ల వివరాలు తెలియజేయాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

2 లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రతి ఇంటి నుండి కచ్చితంగా వివరాలు సేకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఏఎస్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫెరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత పాల్గొన్నారు.

## అపరఅయోధ్యలో..
# రాములోరికి చంద్రరథోత్సవం..

రథమెక్కిన కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపి ఈటల, కాంగ్రెస్ నేత ప్రణవ్.. బారులు తీరిన భక్తజనం..



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అపరఅయోధ్యగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా, 11వ రోజు సీతరామచంద్రస్వామి సాక్షాత్తు త్రేతాయుగంలో బ్రాహ్మణరూపంలో వచ్చి, పుట్టుమచ్చలు కల్గిన రాములోరి ఉత్సవమూర్తులను ఆలయంలో బహుకరించిన విషయం విధితమే. ప్రతియేట సాక్షాత్తు రామచంద్రప్రభు ఇచ్చిన ఉత్సవమూర్తులను, చంద్రరథోత్సవం (పెద్దరథం)పై సప్తవర్ణాల పుష్పాలతో దేదివ్యమానంగా అలంకరించిన శ్రీ సీతరామలక్ష్మణ మూర్తులను రథంపై ఉంచుతారు. శుక్రవారం రాత్రి 11గంటల ప్రాంతంలో ప్రారంభమైన పెద్ద రథోత్సవం శనివారం మధ్యాహ్నం 3గంటల వరకు అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తజనం నాలుగు వరుసలలో రథంపైకి ఎక్కి సీతరామచంద్రస్వామిని దర్శించుకున్నారు. రథంపై కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఆలయ కమిటీ పాలకవర్గం ఘనంగా ఏర్పాట్లు చేసింది. తెల్లవారుజామున 4గంటల నుండి ప్రారంభమైన భక్తుల తాకిడి ఉదయం 7.30గంటలకల్లా వేల సంఖ్యలో భక్తులు బారులు తీరారు. కళ్యాణమహోత్సవానికి హాజరుకాలేకపోయిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఈటల రాజేందర్, బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్, మాజీ జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ రాములోరి రథంపైకి ఎక్కి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు నేతలకు హారతులు, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాలను అందజేసారు. అప్పటికే రథానికి నలువైపులా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. అనాధిగా రాములోరి రథంపై రామభక్తులు కొబ్బరికాయలు కొట్టి, ముడుపులు చెల్లించుకునే ఆనావాయితీ. రథంపై కొబ్బరికాయలు కొడితేనే సమృద్ధిగా వర్షాలు పడి, పాడి పంటలు, పిల్లపాపలు చల్లగా ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. సీతరామచంద్రస్వామి వారిని రథంపై దర్శించుకోవడానికి చుట్టుపక్కల నుండి



వందలాది గ్రామాల భక్తులు రాత్రి 10 గంటల నుండి తెల్లవారుజామున వరకు స్వామి వారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. కరీంనగర్, వరంగల్, హన్మకొండ, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహారాష్ట్ర సుదూర ప్రాంతాల నుండి భక్తులు శనివారం సాయంత్రం వరకు వాహనాలలో తరలివచ్చి రథంపై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సాయంత్రం 6గంటల తర్వాత రథాన్ని భక్తులు స్వయంగా లాగుతూ తిరుమాడ వీదులలో ఊరేగింపు జరిపారు. రతంపై ఆలయ ప్రధాన పూజరులు శేషం వంశీధరచార్యులు, మడికొండ నవీన్‌శర్మల ఆధ్వర్యంలో మహాపూర్ణహుతి, మహాకుంభ సంప్రొక్షణ, కంకర్యాలను ఘనంగా నిర్వహించారు. సుమారు 70వేల పైచిలుకు భక్తులు రథంపై స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ ఈవో సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, మాజీ ఆలయ చైర్మన్ దేశిని కోటి, కంకణాల సురేందర్ రెడ్డి, పెద్ది కుమార్, సుంకరి రమేష్, ఎర్రబెల్లి సంపత్‌రావు, జీడి మల్లేష్, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, సంపెల్లి సంపత్ రావు, డాక్టర్ శ్రీరాం శ్యాంలతో పాటు వేలాది మంది పాల్గొన్నారు.

### ఏసిపి ఆధ్వర్యంలో భారీ భద్రత ఏర్పాట్లు..

ఈ సీతరామచంద్రస్వామి ఆలయంలో యుగయుగాలుగా బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. పలు రాష్ట్రాల భక్తులతో పాటు అనేక జిల్లాల భక్తులు ఈ ఆలయానికి తరలివస్తుంటారు. గత నెల మార్చి 25న తేదిన ప్రారంభమైన బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఈనెల 6వ తేది సోమవారం రాత్రితో ముగియనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి, జమ్మికుంట సిఐలు రామకృష్ణగౌడ్, లక్ష్మినారయణ, సివిల్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. ఎక్కడ ఘర్షణలు, గొడవలు, పిక్‌ప్యాకెటర్స్ లాంటి వారిపై మఫ్టీలో పోలీసు బలగాలను మోహరించి, భద్రత ఏర్పాట్లు నిర్వహించారు. ప్రతియేట స్వామి వారి కళ్యాణోత్సవం రెండు రోజులు, స్వామి వారి పెద్ద రథోత్సవం, నాగవెల్లి (నాఖబలి) కార్యక్రమాలకు భకు_్తలు వేల సంఖ్యలో తరలివస్తుంటారు. ఈ మూడు ప్రధాన ఘట్టాలకు ప్రభుత్వం తరుపున ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, వివిఐపిలు, పుర ప్రముఖుల తాకిడి ఆలయానికి ఎక్కువ ఉండడంతో దృష్ట్యా, ఆలయ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట సిఐ రామకృష్ణగౌడ్, లక్ష్మినారయణ, హుజురాబాద్ సిఐ కర్ణాకర్, హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్, పలువురు సబ్ ఇన్‌స్పెక్టర్లు, వంద మందికిపైగా పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు చేసారు.

## ప్రతి ఇంటి నుండి
# కచ్చితమైన వివరాలు సేకరించాలి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్.. మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

ఇంటింటి సర్వే చేసి ఓటర్ల వివరాలు తెలియజేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రతి ఇంటి నుండి కచ్చితంగా వివరాలు సేకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు శనివారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఏఎస్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) బి. ఎస్. లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూఅన్ని జిల్లాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రివిజన్ శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్‌లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను నిర్ధారించి, శాతం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మ్యాపింగ్ సమయంలో తప్పు ఎంట్రీలు, తప్పు లింకింగ్‌లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల సౌలభ్యం కొరకు ˇబుక్ ఎ కాల్ సదుపాయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఓటరు పేరు సరైన పోలింగ్ స్టేషన్‌కు మ్యాప్ కావడం ప్రజాస్వామ్యానికి కీలకమని, అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్. లత మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 100 శాతం పూర్తయ్యేలా అధికారులందరు సమన్వయం తో పని చేసి ఈ ప్రక్రియను పారదర్శకంగా మరియు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి , నరసింహా రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు హకీమ్, తహసీల్దార్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.






## వివక్షల నడుమ
# సింగరేణి కార్మికుల పోరాటం

భూగర్భ గనుల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

ఆరోగ్య భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు

యాజమాన్యం నిర్లక్ష్యం, ప్రభుత్వ వివక్ష ఆరోపణలు

సింగరేణి ఆర్‌జీవన్, టూలో సౌకర్యాల కోసం కార్మికుల డిమాండ్లు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** సింగరేణి ఆర్‌జీ (వన్) (టూ) ఏరియాల్లో బొగ్గు గని కార్మికులు ఈ వేసవిలో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే కఠినమైన పనిగా పేరుగాంచిన భూగర్భ గనుల్లో పని చేయడం, ఇప్పుడు అధిక ఉష్ణోగ్రతల కారణంగా మరింత క్లిష్టంగా మారింది. గనుల లోపల గాలి ప్రసరణ సరిగా లేకపోవడం, వేడి పెరుగుతుండటంతో కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గంటల తరబడి భూగర్భంలో పనిచేయాల్సి రావడం వల్ల శరీరంలో నీరసం పెరిగి, శక్తి తగ్గిపోతుంది. అయినప్పటికీ జీవనోపాధి కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వేసవి ప్రభావంతో కార్మికుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి. గనుల్లో చల్లటి తాగునీటి కొరత, విశ్రాంతి సదుపాయాల లోపం ఈ సమస్యలను మరింత తీవ్రమయ్యేలా చేస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం కార్మికులను మరింత భయాందోళనలకు గురిచేస్తోంది. కొన్ని సందర్భాల్లో చిన్న అనారోగ్య సమస్యలు కూడా పెద్ద ప్రమాదాలుగా మారే పరిస్థితి ఉంది. ఇక యాజమాన్యం వైఖరిపై కార్మికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. వేసవి కాలానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, తగిన చర్యలు తీసుకోవడం లేదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. గనుల్లో తగినంత వెంటిలేషన్ ఏర్పాటు చేయకపోవడం, శీతలీకరణ సౌకర్యాలు లేకపోవడం, భద్రతా పరికరాల లోపం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ వైఖరి కూడా కార్మికులకు అనుకూలంగా లేదని నాయకులు విమర్శిస్తున్నారు. వేతనాలు, అలవెన్సులు, ఆరోగ్య భద్రత వంటి అంశాల్లో సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని వారు అంటున్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు తమ సమస్యలకు తక్షణ పరిష్కారం కావాలని డిమాండ్ చేస్తున్నారు. గనుల్లో చల్లని గాలి ప్రసరణ మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యాలు పెంచడం, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం వంటి అంశాలను వారు కోరుతున్నారు. అలాగే వైద్య సేవలను బలోపేతం చేయడం, అత్యవసర సేవలను అందుబాటులో ఉంచడం అవసరమని అంటున్నారు. వేసవి కాలంలో పని గంటలను తగ్గించడం, ప్రత్యేక అలవెన్సులు ప్రకటించడం వంటి చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరుతున్నారు. మొత్తంగా సింగరేణి ఆర్‌జీ వన్ ఏరియాలో కార్మికులు ఒకవైపు ప్రకృతి విపరీతమైన వేడిని, మరోవైపు యాజమాన్యం, ప్రభుత్వ వివక్షను ఎదుర్కొంటూ కష్టపడుతున్నారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే పరిస్థితి మరింత విషమించవచ్చని కార్మిక వర్గం హెచ్చరిస్తోంది.

## కొండగట్టు హనుమాన్ జయంతి
## ఆదాయం రూ. కోటి 66,88,320

మల్యాల /ప్రభాత వార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ఈనెల 1 నుండి3 వరకు జరిగిన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి రూ, ఒక కోటి 66 లక్షల 88320 ఆదాయం సమకూరినట్లు శనివారం ఆలయ అధికారులు తెలిపారు, ఇందులో కేశఖండనం 22960 టిక్కెట్లు అమ్మకం ద్వారా రూ,11,48000, లడ్డూలు 326484 అమ్మకాల ద్వారా రూ,8162100, పులిహోర ప్రసాదం 77116 అమ్మ కాల ద్వారా రూ,1542320, దీక్షల విరమణ 39775 టికెట్లు అమ్మకాల ద్వారా రూ,3977500, శీఘ్ర దర్శనం 18584 టికెట్ల ద్వారా రూ,1858400 మొత్తం రూ,1,66,88320 అదే వచ్చిందని అధికారులు పేర్కొన్నారు

# సర్వ మానవాళి పాప విముక్తి కోసమే ఏసుక్రీస్తు ప్రాణత్యాగం

### పెద్దపల్లిలో ఘనంగా 'రన్ ఫర్ జీసస్'..

### పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సర్వ మానవాళి పాప విముక్తి కోసమే ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేశారని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నిమ్మల అశోక్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం 'రన్ ఫర్ జీసస' కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకుని నిర్వహించిన ఈ పరుగులో క్రైస్తవ సమాజం భారీ సంఖ్యలో పాల్గొంది. ఈ సందర్భంగా జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నిమ్మల అశోక్ కుమార్ మాట్లాడుతూ, సర్వ మానవాళిని తమ జన్మ కర్మ పాప ఫలితమైన మరణం, నరకం నుండి కాపాడడానికి ఏసుక్రీస్తు మనుషులందరి కోసం సిలువపై మరణించారని తెలిపారు. మరణాన్ని గెలిచి మూడవ దినమున మృత్యుంజయుడిగా తిరిగి లేచిన ఏసుక్రీస్తు పునరుద్ధాన శుభవార్తను ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ, ఏసుప్రభువు లోకానికి ప్రేమ, దయ, కరుణ మరియు శాంతిని బోధించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. తనను సిలువ వేసి అవహేళన చేసిన వారిని కూడా హక్కున చేర్చుకుని, వారు బాగుండాలని ప్రార్థించిన త్యాగమూర్తి ఏసు అని పేర్కొన్నారు. ఇదే సమయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై సిపిఐ జిల్లా కార్యదర్శి తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంటు సమావేశాల సాక్షిగా ఎస్సీలు క్రైస్తవులుగా మారితే వారి రిజర్వేషన్లు తొలగిస్తామని చెప్పడం రాజ్యాంగ



విరుద్ధమని మండిపడ్డారు. దేశాన్ని హిందూ దేశంగా మార్చే కుట్రలో భాగంగానే ఇవాళ రిజర్వేషన్లు తీసివేస్తూ, భవిష్యత్తులో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మతం పేరుతో అధికారంలోకి వచ్చిన శక్తులు దేశంలోని ఐక్యతను దెబ్బతీస్తున్నాయని, ఇలాంటి అప్రజాస్వామిక చట్టాలను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా వ్యతిరేకించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. ఈ 'రన్ ఫర్ జీసస' పరుగు పెద్దపల్లిలోని ఇండియా మిషన్ స్కూల్ గ్రౌండ్ నుండి ప్రారంభమై అమర్ నగర్ చౌరస్తా మీదుగా జెండా చౌరస్తా వరకు ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కృపారావు, పాస్టర్లు సుధాకర్, ప్రభాకర్, లుకా, ప్రసాద్, షడ్రక్, ఏలియా, వి. డానియల్, శ్యామ్, నతానియల్, ఐజాక్, బ్రదర్ రిచర్డ్ డిక్ మరియు వందలాది మంది క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# జనగణన పనులు సమగ్రంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**స్తల్తానాబాద్, ప్రభాతవార్త:**

జిల్లాలో కొనసాగుతున్న జనగణన పనులను సమగ్రంగా, కచ్చితత్వంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని దుబ్బపల్లి, చిన్నకల్వల గ్రామాలలో జరుగుతున్న జనగణన ప్రక్రియను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ స్థాయిలో జరుగుతున్న హౌస్ లిస్టింగ్ పనులపై వివరాలు తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు సంబంధించి ఫిజికల్ వెరిఫికేషన్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న ల్యాండ్‌మార్క్‌లు, పాఠశాలలు, దేవాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు వంటి గుర్తులను బ్లాక్ వారీగా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. జనగణనకు



సంబంధించిన ప్రతి వివరాన్ని ఖచ్చితమైన సమాచారంతో నమోదు చేసి సమయానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి నిరక్ష్యంల్ల సహించబోమని హెచ్చరించారు. ఈ పర్యటనలో తహసిల్దార్ బషిరుద్దీన్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి.. ముగ్గురికి తీవ్ర గాయాలు

**గోదావరిఖని, ప్రభాత వార్త:** తెల్లవారుజామున గోదావరిఖనిలో విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.



శనివారం కారులో ప్రయాణిస్తున్న నలుగురు సింగరేణి కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తెల్ల వారు జామున రాజేష్ థియేటర్ సమీపంలో కారు స్పీడ్ గా విద్యుత్ స్తంభానికి టీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ప్రజలు గాయపడిన వారిని హుటాహుటిన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రాథమిక వివరాల ప్రకారం డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నారు.

# తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**

పెద్దపల్లి మండలం మూలసాల గ్రామంలో గీత కార్మికుడు బాలసాని రాజయ్య శనివారం తాటిచెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. రాజయ్య శనివారం యథావిధిగా కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కారు. ఈ క్రమంలో మోకు జారి అదుపు తప్పడంతో ఆయన చెట్టుపై నుండి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో రాజయ్యకు బలమైన గాయాలు కావడంతో గమనించిన గ్రామస్థులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వం స్పందించి గాయపడిన రాజయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# ప్రత్యేక వాహన తనిఖీ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### పోత్కపలల్లి ఎస్సై దీకొండ రమేష్

**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల



మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓదెల, పోత్కపల్లి గ్రామలలో శాంతిభద్రతలను పరి రక్షి ంచేందుకు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ప్రత్యేక వాహన తనిఖీలను నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు ఆర్ సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించి, వాటిపై జరిమానాలు వేయడం జరుగుతుందని నంబర్ ప్లేట్లు సక్రమంగా లేని అలాగే ట్యాంపరింగ్ చేసిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై అలాగే మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయడం జరిగిందని వాహనదారులు ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలని ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై రమేష్ తెలిపారు.

# గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై దాడి శోచనీయం

**చందుర్తి ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి



కేసీఆర్ గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం శోచనియమని చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా దాడులకు పాల్పడడం సిగ్గు చేటన్నారు, గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు, ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు,

## నేరాలు-దారుణాలు

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరికి కోర్టు జైలు శిక్ష విధించింది. ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతున్న మెట్టు ప్రసాద్, బి రవి అనే ఇద్దరిని పట్టుకుని, సుల్తానాబాద్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ న్యాయమూర్తి దుర్గం గణేష్ సమక్షంలో హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి ఇద్దరికి రూ.1000 జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం వారిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు అవసరమైన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

# 50 వేల విలువైన గంజాయి మొక్కలు స్వాధీనం

### ఎస్సై చంద్రకుమార్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల శివారులో ఉన్న సాయిరాం బ్రిక్స్‌లో శనివారం గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పట్టణంలో కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం, బ్రిక్స్‌లో పనిచేస్తున్న ఒడిశాకు చెందిన ఓ కార్మికుడు గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై చంద్రకుమార్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. పరిశీలనలో గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కల విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై చంద్రకుమార్ వెల్లడించారు.

# బావిలో పడి మహిళకు తీవ్ర గాయాలు

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలంలోని ఇప్పలపల్లి రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన తూండ్ల సుమతి అనే మహిళ ప్రమాదవశాతు!! బావిలో పడగా తీవ్ర గాయాలు అయ్యాయి. శనివారం తెల్లవారుజామున సుమతి రోజువారీ కూలి పనులకు వెళ్లే క్రమంలో వాకిలి శుద్ధి చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు అదుపు తప్పి పక్కనే ఉన్న బావిలో పడింది. తూండ్ల సుమతి ఒక్కసారిగా కేకలు వేయడంతో కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు వచ్చి ఆమెను బావి నుండి బయటకు తీశారు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా ఈఎమ్‌టి నిమ్మతి శ్రీనివాస్, పైలెట్ హబీబ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధిత మహిళకు ప్రథమ చికిత్స అందిస్తూ హిట్ థెరపీ ద్వారా మంథనిలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి ప్రాణాపాయం తప్పించిన నిమ్మతి శ్రీనివాస్, హబీబ్‌లకు సుమతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో టెకీ మృతి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామ శివారులో రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన పోతర్ల అశోక్ (31) సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం అశోక్ పని నిమిత్తం ఇరుకుల్ల వైపు నుండి కరీంనగర్ కు తన పల్సర్ మోటార్ సైకిల్‌పై వస్తుండగా ఎదురుగా ఉన్న లారీ ఆకస్మాత్తుగా ఎడమవైపు తిరగగా పోతర్ల అశోక్ తన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో అశోక్ తల, చాతి, మెడ భాగంలో తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 ద్వారా చికిత్స నిమిత్తం దగ్గరలోని చల్మెడ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్ల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. అశోక్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# కోరుట్ల వార్త



## గొప్ప మనసు చాటుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు

### ర్యాలీలో గాయపడ్డ వ్యక్తికి రూ. లక్షతో ఆపరేషన్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో ఇటీవల జరిగిన వీరహనుమాన్ విజయ యాత్రలో గుర్రాల రాజ్ కుమార్ కు ప్రమాదవశాత్తు ముక్కుకు బలమైన గాయం తగిలింది. విషయం తెలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు వెంటనే స్పందించి కోరుట్లలోని రేనే హాస్పిటల్లో చికిత్స అందించి డాక్టర్ సూచనమేరకు ఆపరేషన్ చేయాలని సూచించాగా డాక్టర్ అనూప్ రావు వెంటనే కరీంనగర్ కి పంపించి తన సొంత ఖర్చు రూ.1 లక్ష తో కరీంనగర్ లోని ప్రముఖ ఇఎన్టి హాస్పిటల్ లో లేజర్ ఆపరేషన్ చేయించారు. రాజ్ కుమార్ ఆపరేషన్ కు సహకరించిన డాక్టర్ అనూప్ రావు కు కోరుట్ల బజరంగ్ దళ్ నాయకులు కల్లెడ రోహిత్, పల్లికొండ వెంకటేష్, రాచకొండ చందు, కళ్యాణ్ లు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీ మ్మనారాయణ, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, కౌన్సిలర్ ఇందూరి తిరుమల వాసు, బీజేపీ నాయకులు మాడవేణి నరేష్, సుదవేణి మహేష్, గిన్నెల శ్రీకాంత్ , తులసి కృష్ణ, బెక్కం అశోక్ పాల్గొన్నారు.

## శ్రీ మహా వరాహ పురాణ ప్రవచన జ్ఞానయజ్ఞము" కరపత్రాల ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞానయజ్ఞ పరంపరలో భాగంగా ఐదవ పురాణమైన"శ్రీ మహ వరాహ పురాణ ప్రవచన జ్ఞానయజ్ఞము" కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ జ్ఞానయజ్ఞంలో ప్రసిద్ధ శృంగేరి ఆస్థాన పండితుడు, పురాణ ప్రవర,బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ ప్రవచనాలు అందించనున్నట్లు తెలిపారు. శ్రీ మహ వరాహ స్వామి మహిమ, ధర్మ పరిరక్షణ, భక్తి మార్గం వంటి విశిష్ట అంశాలపై ఆయన ప్రవచనాలు భక్తులను ఆధ్యాత్మికంగా ప్రేరేపిస్తాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 13 నుండి 19 వరకు ప్రతి రోజు సాయంత్రం 6.00 గంటల నుండి 7.30 వరకు ఈ ప్రవచనాలు నిర్వహించబడతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ ధార్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులు, భక్తులు, సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్4,ప్రభాతవార్త:

ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముబిన్ అహ్మద్ కోరారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పొలెపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిరసన చేపట్టారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మెనిఫెస్టోలో పెట్టిన ప్రభుత్వం ఇప్పటి వరకు పాత పెన్షన్ సాధన గురించి మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు. డిఏ బకాయిలు, సిపిఎస్ ఉద్యోగులకు ఏకకాలంలో చెల్లించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా న్యాయశాఖ నుండి పురుడుపోసుకుందని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని న్యాయశాఖలో జరుగుతుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆయా సంఘాలు పూర్తి మద్దతు తెలిపినట్లు తెలిపారు. ఎం.డి ఫిరోజ్, నాగముని, ఆవునూరి రవి, రఫిక్, నాగరాజు, రవీందర్, సత్యనారాయణ, సిద్దార్థ్, రాంజినాయక్, రమేష్, తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, న్యాయశాఖ ఉద్యోగులు, మున్సిపల్ సెంట్రల్‌ఫోరం సెక్రటరీ సింగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఆంజనేయులు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల బార్ అసోసియేషన్ 2026 27 ఎన్నికలు కోరుట్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు ఎన్నికల అధికారులు ఎండి. ముబీన్ పాషా, గోసికొండ సురేష్, సూర్యనారాయణ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. ఎన్నికల్లో నూతన అధ్యక్షునిగా తోట ఆంజనేయులు, ఉపాధ్యక్షునిగా అంబల్ల నాగ నిర్మల, ప్రధాన కార్యదర్శి గా సుతారి శ్రీనివాస్, కల్చరల్ సెక్రటరీ గా ఎండి. ఫసీయొద్దీన్, జాయింట్ సెక్రటరీ గా కడకుంట్ల దినేష్, ట్రెజరర్ గా చింతకింది ప్రేమ్ కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ సుతారి నవీన్ కుమార్, లైబ్రరీ సెక్రటరీ రసబత్తుల రాజశేఖర్ లు ఎన్నికయ్యారు. సీనియర్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఆడేపు వినోద్ కుమార్, తోకల రమేష్, చిలువేరి రాజశేఖర్, చాప వందన, మద్దుల రోజా జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా చిట్యాల శివ కుమార్, సర్ఫాజ్ పాషా, కె. వివేక్, పి. ఉమ, టి. శ్రావణి లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను జూనియర్ సివిల్ జడ్జి కాసుల పావని అభినందనలు తెలిపారు.

## సర్వాయిపేట అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ

పలిమెల, ఏప్రిల్ 4, ప్రభాత వార్త



మండల పరిధిలోని సర్వాయిపేట అంగన్‌వాడీ కేంద్రం1 లో గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, మరియు స్థానిక ప్రముఖుల సమక్షంలో లబ్ధిదారులకు బాలామృతం, పాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లంగారి రాజు మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, అందులో భాగంగానే ఈ పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభిస్తున్న ఈ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, ఏఎన్ ఎం మరియు ఆయా గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, పిల్లలకు సరైన సమయంలో టీకాలు వేయించాలని ఈ సందర్భంగా ఏఎన్ఎం మరియు అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

పలిమెల, ఏప్రిల్ 4, ప్రభాత వార్త

ఇటీవల కాటారం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన సర్వాయిపేట గ్రామానికి చెందిన తిప్పనపల్లి రమేష్ కుటుంబాన్ని శనివారం గ్రామ సర్పంచ్ లంగారి రాజు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పరామర్శించారు. ప్రమాదవశాత్తూ ఇంటి యజమానిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి గ్రామం తరపున అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ లంగారి రాజు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బాధిత కుటుంబానికి రూ. 5,000 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆ కుటుంబానికి భవిష్యత్తులో ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సిరిశెట్టి రాజలింగు, చౌదరి మొండయ్య, లంగారి అర్జయ్య, మాజీ సర్పంచ్ కుమ్మరి మల్లయ్య, లంగారి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొని ఇద్దరు యువకుల మృతి

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండల శివారులో ఆగివున్న లారీని ద్విచక్ర వాహనంపై వెనక నుండి ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెగడపెల్లి మండలం అరవెల్లికి చెందిన గాలిపెల్లి ఆదిత్య (20), భీవండి కి చెందిన మిత్రుడు విగ్నేష్ తో కలిసి మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో జరిగిన పుట్టువెంట్రుకల కార్యక్రమానికి వెళ్లారు. శుభకార్యం ముగించుకొని ద్విచక్ర వాహనం పై తిరిగి వస్తుండగా మేడిపల్లి శివారులో ఆగివున్న లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఆదిత్య అక్కడే మృతి చెందగా, విగ్నేష్ ను అంబులెన్స్లో తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. ఇద్దరి యువకుల మృతితో రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఆదిత్య తల్లి అనురాధ ఫిర్యాదు మేరకు ఎలాంటి సంకేతాలు లేకుండా నిరక్ష్యంగా రోడ్డుపై లారీని నిలిపిన ఆదిలాబాద్ కు చెందిన తిరుపతి పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ సురేష్ బాబు వివరించారు.

## ఐలాపూర్ లో ఉచిత హెల్త్ క్యాంప్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని ఐలాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. టీబీ ముక్త్ అభియాన్ లో భాగంగా ప్రజలకు బిపి, షుగర్ తో పాటు టిబి ఊపిరితిత్తుల ఎక్స్రే నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షి ంచి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సమీనా, సూపరిండెంట్ శ్రీను, పిపిఎం హరీష్, ఎస్టిఎస్ ఇమ్రాన్, ఏఎన్ఎం లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండలంలో పంచాయతీ కార్యదర్శుల బదిలీ

బయ్యారం,ఏప్రిల్4,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల బదిలీల ప్రక్రియ కొనసాగుతుంది. బయ్యారం మండలంలో 29మంది కార్యదర్శులను కలెక్టర్ స్నేహశబరిష్ బదిలీ చేయగా 26మందికి పోస్టింగ్‌లు ఇచ్చినట్లు సమాచారం. ఒకే చోట మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్నవారు, సొంత మండలంలో పనిచేస్తున్న వారికి బదిలీల్లో ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. బయ్యారం మండల వ్యాప్తంగా కొత్తగా పోస్టింగులు తీసుకున్న కార్యదర్శుల వివరాలు ఇలా ఉన్నాయి.. బయ్యారం పంచాయతీకి కొట్టూరి రాంబాబు, సింగారం గ్రామానికి రమాదేవి, బాలాజీపేట శ్రీనివాస్, నామాలపాడుకు బండారి సునిత, వెంకట్రాంపురం బానోత్ సతీష్, వెంకటాపురం భూక్య కోటేష్, జగత్రావుపేట వెంకటేశ్వర్లు, గురిమెల్ల భవాని, నారాయణపురం నగేష్, కొత్తపేట రఘువీర్, నర్సాతండా కుటుంబరావు, కంబాలపల్లి జగన్, ఉప్పలపాడు ఇమామ్‌పాషా, మొట్లతిమ్మాపురం ఉపేందర్ యాదవ్, కోయగూడెం మౌనిక, బాల్యతండా సారంగి వీరన్న, రామచంద్ర పురం అన్వర్‌పాషా, కచనపల్లి శేఖర్ పాపాని, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ కేసుల చేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

సీసీ కెమెరాలను ప్రారంభించిన

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**రుద్రంగి ప్రభాతవార్త :**

రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి 24 కెమెరాలు ఏర్పాటు చేసిన మార్గం గోపిని జిల్లా ఎస్పీ, ప్రభుత్వ విప్ అభినందించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ....గతంతో పోల్చితే ప్రస్తుతం పోలీసింగ్‌లో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పోలీసు శాఖ నేరాల నియంత్రణలో ముందుకు సాగుతోందన్నారు. నేరాలను ముందుగానే నివారించడంతో పాటు, కేసుల చేదనలో కూడా సీసీ కెమెరాలు ఎంతో సహాయపడ తాయన్నారు. ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడమే కాకుండా, జరిగిన ఘటనలపై వేగంగా దర్యాప్తు చేయడంలో కూడా ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రజల సహకారంతో ప్రతి గ్రామం, ప్రతి వీధిలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగితే సమాజం మరింత సురక్షి తంగా మారుతుందని అన్నారు. సమాజ



భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని అన్నారు.. మండల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ స్టాండ్‌ను ప్రారంభించారు. ఈబస్ స్టాండ్ ప్రారంభంతో మండలంలోని ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు సురకితంగా ప్రయాణం చేసేందుకు పోలీస్ శాఖ సమర్థవంతమైన రక్షణా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాస్, సి.ఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, ఎస్.ఐలు మోతిలాల్, రమేష్, సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ అభిలాష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఒక అత్యంత క్లిష్టమైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన 80 ఏళ్ల గంగారపు గంగమ్మ ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో ఆమె తుంటి ఎముక విరిగి తీవ్ర గాయమైంది. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు. వృద్ధాప్యం కారణంగా శస్త్రచికిత్సలో ఉన్న రిస్క్ ను దృష్టిలో ఉంచుకుని, ఆర్థో సర్జన్ డాక్టర్ కుమార్ తన నైపుణ్యాన్ని, అనుభవాన్ని ఉపయోగించి సుమారు 4 గంటల పాటు శ్రమించి ఆపరేషన్ ను విజయవంతం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి క్లిష్టమైన ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడం పట్ల పేషెంట్ బంధువులు హర్షం వ్యక్తం చేశారు. తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే, కలెక్టర్, శస్త్రచికిత్స చేసిన డాక్టర్ కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నైపుణ్యం కలిగిన సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వినయ్ అందుబాటులో ఉన్నారని తెలిపారు. మేజర్ ఆపరేషన్లు ఇక్కడ ఉచితంగా, నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో జరుగుతున్నాయని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# కాంగ్రెస్ అరాచక పరిపాలనను ప్రజలు గమనిస్తున్నారు

– గజ్వేల్ క్యాంప్ కార్యాలయంపై దాడి అప్రజాస్వామిక

– బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ

**వేములవాడ, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ అరాచక పరిపాలనను ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు హెచ్చరించారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంపై జరిగిన దాడిని నిరసిస్తూ ఘాటుగా స్పందించారు. ఈ దాడి అప్రజాస్వా మికమని, యావత్ తెలంగాణ సమాజంపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని తెలిపారు. అధికార మదంతో కాంగ్రెస్ శ్రేణులు ప్రతిపక్ష నాయకుల కార్యాలయాలపై దాడులకు



తెగబడటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం చేతగాక, డైవర్షన్ పాలిటిక్స్ కోసం హింసను ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, శాంతి భద్రతలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజా స్వామ్యంలో దాడులకు తావు లేదని, కాంగ్రెస్ తీరును ప్రజలు త్వరలోనే ఎండగడతారని హెచ్చరించారు. ఈ దాడికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారము మండలంలోని నుస్తులాపూర్ రాజీవ్ రహదారిపై ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని నుస్తులాపూర్ రాజీవ్ రహదారిపై బైక్ ను డీ సీ ఎం వ్యాన్ ఢీకొట్టగా బైక్ పై వెళ్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడం తో స్థానికులు వెంటనే చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ దుస్తుల పూర్ గ్రామానికి చెందిన అల్వాల సాయిలు( 55) మృతి చెందాడు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

నగరంలోని రాంనగర్ కు చెందిన రవి (48) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు రామడుగు మండలం గోపాలరావుపేటకు చెందిన రవి రాంనగర్ లో ఉంటూ వ్యాపారం చేసుకుంటున్నాడు. శుక్రవారం రాత్రి గ్రామంలో ఉంటున్న భార్య లలితకు ఫోన్ చేసి మాట్లాడిన రవి శనివారం ఉదయం తిరిగి లలిత ఫోన్ చేయగా స్పందించకపోవడంతో అనుమానం వచ్చింది. తిరిగి మళ్లీ ప్రయత్నించగా ఇంటి పక్కన ఉండే మహిళ ఫోన్ లిఫ్ట్ చేసి ఆచేతనంగా పడి ఉన్నట్లు సమాచారం ఇవ్వడంతో భార్య లలిత కుటుంబ సభ్యులతో వచ్చి చూడగా చనిపోయి ఉన్నారు. మరో మహిళ 108కు, ఇంటి ఓనర్ కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లు గుర్తించిన లలిత పోలీసులకు సమాచారం ఇచ్చింది. భోజనం చేసిన ఆనవాళ్లు, రవి ముఖంపై రక్తపు మరకలు ఉండడంతో మృతిపై అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి తెలిపారు.

## పెద్దపల్లి-రాఘవాపురం మార్గంలో ఆరఓబీ, ఆర్‌యూబీ నిర్మాణాల పరిశీలన

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**



పెద్దపల్లి నుండి రాఘవాపురం మరియు కొలనూర్ గ్రామాల వైపు వెళ్లే మార్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించి శనివారం క్షేత్రస్థా యిలో ఉన్నత స్థాయి అధికారుల బృందం పరిశీలన జరిపింది. రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైల్వే, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ రైల్వే గేట్ల ప్రాంతాల్లో వంతెనల నిర్మాణానికి గాను ఎల్‌సీలను మూసివేయాల్సి ఉన్నందున, ఆయా ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల ట్రాఫిక్ సమస్యలు తొలగి ప్రయాణికులకు వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్నారు. దక్షి ణ మధ్య రైల్వే సికింద్రాబాద్ నిర్మాణ విభాగం ఉప ప్రధాన ఇంజనీర్, తహశీల్దార్‌తో కలిసి విద్యుత్, మిషన్ భగీరథ, రోడ్లు భవనాలు, నీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులు ఈ పరిశీలనలో భాగస్వాములయ్యారు. నిర్మాణ పను లకు సంబంధించి ఆయా శాఖల సమన్వయంతో తదుపరి చర్యలు తీసుకుం టామని రెవెన్యూ డివిజనల్ అధికారి వివరించారు.

## పెద్దాపూర్ జాతర హుండీ లెక్కింపు

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శనివారం శ్రీ యోగనంద లక్షి ్మ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ముగియడంతో ఆలయ ఈఓ సదయ్య అద్వర్యంలో దేవదాయ పెద్దపల్లి డివిజన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షణలో హుండీ, ఇతరత్ర ఆదాయలు లెక్కించారు. ఈ సందర్భంగా వేలం పాట ద్వారా 2,79,000/ రూ, ప్రత్యేక దర్శనం 60,450/ రూ, కొబ్బరికాయ సాధారణ దర్శనం 12,150/రూ, తైబజార్ 26,250/ రూ, కేశఖండనం 325/ రూ, హుండీలా ద్వారా... 5,84,500/ రూ మొత్తం గా 9,62,675/ రూపాయలు రావడం జరిగింది. వెండి 594 గ్రాములు, బంగారం 3.900 మిల్లి గ్రాములు భక్తులు స్వామి వారికి సమర్పించుకున్నారు. సర్పంచ్ తొగరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ జెల్ల కనుకయ్య, మాజీ సర్పంచ్ గొట్టిముక్కుల రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామ్ రెడ్డి, వార్డు సభ్యులు తీగల అశోక్, పెసరు లచ్చయ్య, కళ్ళెపెల్లి స్వామి, బుర్ర మహేష్, రంగు రాజ్ కుమార్, కళ్లెపెల్లి అంజయ్య, కొక్కుల భద్రయ్య, ఉప్పుల నరసింహ చారీ, బొజ్జ మల్లయ్య, బొజ్జ పెద్దులు, తోట వెంకన్న, కృష్ణ మూర్తి, కొక్కుల రాజమోళి, సంకెండ్ల లక్ష్మి నర్సయ్య, దాడి నాగరాజు, మద్దెల నరేష్, బొజ్జ సంపత్, గడ్డమిడి శ్రీనివాస్, సంకెండ్ల నర్సయ్య, కళ్లెపెల్లి లింగయ్య, సీపెల్లి కొమురయ్య, మహేష్ దాసు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో గుర్తు తెలియని మృతదేహం

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకోండూరు గ్రామ శివారులో ఉన్న ఓ వ్యవసాయ బావిలో గుర్తు తెలియని ఒక పురుష మృతదేహం లభించినట్లు శనివారం తెలిపారు. మానకొండూరు సిఐ శ్రీలత తెలిపిన వివరాల ప్రకారం. మానకోండూరు మండల కేంద్రానికి మహమ్మద్ అఖిమ్ వ్యవసాయ బావిలో గుర్తుతెలియని పురుష మృతదేహం కనిపించినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలం చేరుకున్న పోలీసులు బావిలో నుండి మృతదేహాన్ని బయటకు తీసినారు. గుర్తు తెలియని పురుషుడి మృతదేహంగా వయస్సు 40-45 సంవత్సరాల మధ్య ఉంటుందని, 10 రోజుల క్రితం మృతి చెందినట్లు అనుమానం, శవం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండడం వల్ల గుర్తింపు లక్షణాలు స్పష్టంగా తెలియలేదు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు.

## నేటి హిందూ సమ్మేళనానికి సర్వం సిద్ధం

**.బీర్‌పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని మంగేల ఉప మండల పరిధిలోని కండ్లపల్లి గ్రామంలో ఈరోజు (ఆదివారం) ఉదయం 9:30 గంటలకు నిర్వహించనున్న "గీతాయజ్ఞం హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి గ్రామం ఆధ్యాత్మిక వేదికకు సర్వం సిద్ధంగా ఉంది. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో మంగేల ఉప మండల పరిధిలో ఒక అద్భుతమైన కార్యానికి శ్రీకారం చుట్టరు. ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తాళ్ల ధర్మారం గ్రామ సర్పంచ్ చల్లా వినోద లక్ష్మణ్ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి మరియు వార్డు మెంబర్లు మరియు స్థానిక యువకులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని కృషి చేస్తున్నారు. "గీతాయజ్ఞం హిందూ సమ్మేళనం" కార్యక్రమం కేవలం ఒక ఆధ్యాత్మిక వేడుకగానే కాకుండా, గ్రామస్తుల ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ కార్యక్రమ విజయం కోసం తాళ్ల ధర్మారం గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు చూపిస్తున్న చొరవ అభినందనీయం. తమ గ్రామాన్నే కాకుండా, చుట్టుపక్కల గ్రామాలను సైతం చైతన్యపరుస్తూ వారు చేస్తున్న కృషి ఒక సామాజిక బాధ్యతగా కనిపిస్తోంది. ముఖ్యంగా తాళ్ల ధర్మారం వంటి గ్రామాల్లో సర్పంచ్ స్వయంగా రంగంలోకి దిగి, యువతను ఉత్సాహపరుస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించడం ధర్మరక్షణకు కృషి చేయడంవారి నిబద్ధతకు అద్దం పడుతోంది. యువశక్తి ధర్మ రక్షసర్పంచ్ పిలుపుతో కదిలిన తాళ్ల ధర్మారం గ్రామ యువత, హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం అవగాహన సదస్సు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మండల పరిధిలోగల రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు పొలం బాట ప్రజాబాట కార్యక్రమాన్ని ఎస్ఇ భిక్షపతి ఆధ్వర్యములో నిర్వహిస్తున్నామని ఎన్పిడిసిఎల్ సిఇ అశోక్ తెలిపారు. తెర్లుమద్ది గ్రామ సర్పంచ్ బైతిదుర్గమ్మ నవీన్ ఆధ్వర్యములో ప్రజాబాట కార్యక్రమములో గ్రామ రైతులు భారీసంఖ్యలో పాల్గొని తమ సమస్యలను నేరుగా అధికారులదృష్టికి తీసుకువచ్చారు.ప్రమాదకరంగా వున్న లూజ్ లైన్లు,వంగిన స్తంబాలు,తక్కువ ఎత్తులో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ లను సరిచేస్తామని అన్నారు.ఎట్టిపరిస్థితుల్లో రైతులు స్వయంగా విద్యుత్ పనుల్లో తలదుర్చకూడదని,ఏదైనా సమస్య వుంటే సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ఏడిఈ శ్రీనివాస్,ఏఈ విష్ణుతేజ, శ్రీనివాస్, లైన్ మెన్ రాంబాబు,అసిస్టెంట్ హెల్పర్ వెంగలిరెడ్డి,మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ పనుల్లో భద్రతా పరికరాలు తప్పనిసరి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త




విద్యుత్ రంగంలో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని ఏ ఈ నగేష్ కుమార్ పేర్కొన్నారు.ఎన్పిడిసిఎల్ సిరిసిల్ల సర్కిల్ పరిధిలో మండలములోని వల్లంపట్ల గ్రామములో శనివారం పొలం బాట ప్రజా బాట కార్యక్రమములో పాల్గొన్నారు.విద్యుత్ భద్రత, వినియోగదారుల సేవలు,వ్యవస్థ మెరుగుదలపై అవగాహన కల్పించారు.క్షేత్ర స్థాయిలో రైతులకు ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ తిరుపతి, అసిస్టెంట్ హెల్పర్ లు రాంమోహన్,శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లిలో ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమం..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధన మేరకు తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం సూచనలతో గ్రామంలో ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలో ఇంటింటా తిరుగుతూ వివరాలను సేకరించారు.ఈ కార్య క్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి జాటోత్,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి,కమ్యూనిటీ మెడిసిన్ ఫ్యాకల్టీ సీనియర్ రెసిడెంట్ డాక్టర్ శిల్ప,సీనియర్ రెసిడెంట్ డాక్టర్ కృష్ణ జ్యోతి, ఎన్ఎంఎస్టబ్ల్యూఎం నిర్మల,తంగళ్ళపల్లి వైద్యాధికారి డాక్టర్ స్నేహ,వైద్య సిబ్బంది,ఆశలు వర్కర్లు తదితరులు పాల్గొన్నారు..

## సెస్ వ్యవహారంలో ప్రభుత్వాన్ని బదనం చేయడం సరికాదు

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ సెస్ పై కేటీఆర్ రెండు నాలుకల ధోరణి అవలంబిస్తున్నారని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సెస్ లో జరిగిన అవకతవకలపై కేటీఆర్ ఆదేశాలతో ఎంక్వైరికి సిఫారసు చేశారని అన్నారు.శ్రీరంగ రావ్ కమిటీ సెస్ ను ఎన్పిడిసిఎల్ లో కలపాలని సిఫార్స్ చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.మీరు చేసిన పనికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం సరికాదు అని అన్నారు.గత ప్రభుత్వ పాలకుల హయాంలో సెస్ లో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించారు. మరొక్కసారి సెస్ ను అడ్డుపెట్టుకొని దోచుకొనే ప్రయత్నం



చేస్తున్నారు అని వెల్లడించారు. 2006 నుండి 2026 వరకు సెస్ ఎన్నో నష్టాలు చవిచూసింది అని అన్నారు.సెస్ లో దోపిడీ, అవకతవలు జరిగాయనీ నివేదిక ఇచ్చిన మాట వాస్తవం కాదా అంటూ మాట్లాడారు.తమ దోపిడీని కప్పిపుచుకోడానికి సెస్ లో పేపర్లను సైతం కాలబెట్టింది నిజం కాదా అని అన్నారు.సెస్ ను పాలనా పరంగా నిర్వీర్యం చేసి,ఖజానా లూటి చేసి గ్రామ సభల్లో పిర్యాదులా అని అన్నారు.సెస్ లో జరిగిన అవినీతి పై గ్రామ సభలు ఏర్పాటు చేసి సంతకాల సెకరణ చేసి ప్రభుత్వానికి పంపుతామని అన్నారు.చిత్తశుద్ధి ఉంటే కేటీఆర్ సైతం సెస్ లో జరిగిన అవకతవకల పై స్పందించాలని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్,సర్పంచ్ మోర లక్ష్మీరాజం,నాయకులు లింగాల భూపతి,నేరెళ్ల నరసింగం గౌడ్,కట్కూరి రాజు, శ్రీకాంత్ గౌడ్,మునిగెలా రాజు,పరుశురాం,శ్రీనివాస్ రెడ్డి,బాలు,భరత్ గౌడ్,మిరాల శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి,కొత్త రవి,జలంధర్ రెడ్డి,బండి పరుశురాం,బాబోలి,లక్ష్మణ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు...

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నేతలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేయించుకోలేని నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ మంజూరు విషయంలో సహకరించి నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు టోనీ లకు లబ్ధిదారులు తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆత్మకూరు నాగరాజు,వార్డ్ మెంబర్ కొయ్యడ కళావతి,నక్క సురేష్,గుండి శ్రీనివాస్, తోకల కనకయ్య,ఆత్మకూరి అనిల్,రాజయ్య, పాల్గొన్నారు..

## బొల్లెపల్లి అంగన్వాడిలో అక్షరాభ్యాస కార్యక్రమం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**మండలంలోని బొల్లెపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ బానోత్ సీతారాం నాయక్ చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది .తదుపరి ఏ ఎల్ ఎం సి కమిటీని ఏర్పాటు చేసుకొని దాని గురించి చర్చించుకోవడం జరిగింది. అనంతరం సర్పంచ్ సీతారాం మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో టీచర్ కల్పన గర్భిణీలకు, పిల్లలకు అందిస్తున్న సేవ లను ప్రశంసించారు .అదేవిధంగా ప్రతిఒక్కరు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని మరియు పౌష్టికాహార విలువల గురించి వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు గర్భిణీలు ,ఇతరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## మున్సిపల్ చైర్మన్ కు సన్మానం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్ పల్లి సెల్ పాయింట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ని సంఘ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సెల్ పాయింట్ అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెల్ పాయింట్ అసోసియేషన్ నాయకులు కోట కిరణ్, బాస మాధవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అరుదుగా దొరికే రక్తాన్ని దానం చేసిన జీపీఓ అధికారి రాకేష్.

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



మెట్పల్లి పట్టణంలోని కేశవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వర్షిని ఆత్మకూరు గ్రామం అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ నెగటివ్ రక్తం ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో అరుదుగా దొరికే రక్తం కాబట్టి పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, మల్లేష్ మున్నా లను సంప్రదించగా గ్రామ పాలన అధికారుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు, కోరుట్ల జీపీఓ గా విధులు నిర్వహిస్తున్న ముద్దం రాకేష్ కుమార్ సిరికొండ గ్రామం కు సమాచారం తెలుపగ రాకేష్ వెంటనే స్పందించి శనివారం మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో 11వ సారి రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన ముద్దం రాకేష్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్,మల్లేష్ మున్నా కేశవ హాస్పిటల్ డా. సాయికృష్ణ,రెవెన్యూ సిబ్బంది, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## రామాలయంలో రైతుల ముడుపు

అకాల వర్షాలు కురయకుండా అన్నదాతల మొక్కులు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** అకాల వర్షాలు కురియకుండా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన రైతులు శనివారం రాత్రి రామాలయంలో ముడుపు కట్టారు. పంటల కోత సమయంలో ఈదురు గాలులతో కూడిన రాళ్ల వాన, భారీ వర్షాలు కురియకుండా రైతులు సీతారామ స్వామిని ప్రార్థిస్తూ ఆలయంలో ముడుపు వేశారు. ముందుగా ఆలయ పూజారులు వేణు చారి, సుదర్శన చారి, సంపత్ ఆచార్య, వెంకటా ఆచార్య ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ముడుపు కట్టారు. కార్యక్రమంలో పలువురు రైతులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త

# రమణీయం.. రథోత్సవం

### భక్తుల కోలాటాలతో స్వామివారి ఊరేగింపు

**గంభీరావుపేట, ప్రభాతవార్త**

గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ సీతారామస్వామి రథోత్సవం శనివారం రమణీయం కమనీయం వైభవోపేతముగా జరిగింది. ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని భక్తుల కోలాటాలతో రథోత్సవం పై సీతారాం బజార్ లోని పురవీధుల గుండా ఊరేగించారు. శ్రీరామనవమి నుండి మొదలైన ఆలయ బ్రహ్మోత్సవాల 9వ రోజున స్వామివారిని రథోత్సవం పై ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి గారికి మంగళహారతులు కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవం పురస్కరించుకొని గ్రామంలో పలు దుకాణాలు వెలసి జాతర సందడి నెలకొంది. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి



అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షి ంచారు. ఆదివారం రాత్రి పూర్ణాహుతి, ఏకాంత సేవతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# ఇందిరమ్మ గృహ నిర్మాణాలను ప్రారంభించిన పిడి వెంకటమాధవ రావు

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

ముస్తాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటమాధవరావు చేతులమీదుగా శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణ ప్రారంభానికి విచ్చేసిన డిఇ సాజిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లకు 5 లక్షలను అందిస్తున్నది.మండల వ్యాప్తంగా455 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా 423 మార్కింగ్ చేసినవి,376 బేస్ మెంట్ లో ఉన్నవీ,299 గోడలు అయినవి,265 స్లాబ్ అయినవి 98 ఇండ్లు పూర్తి అయినవని తెలిపారు.రెండవ విడతలో మండల వ్యాప్తంగా అతి త్వరలోనే మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లకు శంకు స్థాపనలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములోముస్తా బాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ తాళ్ళవిజయ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళబాల్ రెడ్డి,ఎంపిడిఓ లచ్చాలు,మండల హౌసింగ్ ఏఈ



మనీష్,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులుచక్రధర్ రెడ్డి, మండల తహశీల్దార్ రామచంద్రం,ఏఎంసి చైర్మన్ తలారి రాణి,ఏళ్ళగౌడ్,సడిమెలా బాలయ్య,మిడిదొడ్డీ భాను,రంజాన్ నరేష్,బండి శ్రీకాంత్,కొండం రాజిరెడ్డి,కొప్పురమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంచార పశు వైద్య వాహన సేవలు రైతులకు ఎంతో ఉపయోగం

### స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బగీష్ మిశ్రా

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: సంచార పశు వైద్య వాహన సేవలు రైతులకు ఎంతో ఉపయోగకరమని స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బగీష్ మిశ్రా అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జీవీకే ఇయంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న 1962 సంచార పశు వైద్య వాహనాలను స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బగీశ్ మిశ్రా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, సిరిసిల్ల జిల్లా మేనేజర్ సవనపెల్లి అరుణ్ కుమార్ లతో కలిసి తనిఖీలు నిర్వహించారు. 1962 మొబైల్ వెటర్నరీ యూనిట్ల పనితీరు, సిబ్బంది సేవల నాణ్యత, పశువులకు అందిస్తున్న చికిత్స విధానాలను సమగ్రంగా తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలు సమయానికి అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు.అత్యవసర కాల్స్‌కు స్పందించే విధానం, ఫీల్డ్ విజిట్లు,



మందుల లభ్యత రికార్డు నిర్వహణపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు.అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించాలని సిబ్బందికి ఆదేశించారు. వాహనాలలోని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 1962 వెటర్నరీ వెటర్నరీ డాక్టర్లు ప్రేమ్ చంద్, మనీష, పారావిట్లు మునిసాయి, ప్రవీణ్ కేప్టెన్లు చేతన్ కుమార్, నరేశ్ హెల్పర్స్ సంపత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులను కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. యాసంగి సీజన్ సందర్భంగా జిల్లా లోని 22 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఇన్చార్జిలకు శనివారం అదనపు కలెక్టర్ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నీ రకాల మౌళిక సదుపాయాలను కల్పించాలని, కొనుగోలు కు సంబంధించిన పరికరాలను సమకూర్చుకోవాలని, నిబంధనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ నెల మొదటి వారంలో కేంద్రాలు ప్రారంభించాలని, అవసరమైన గన్ని బ్యాగ్స్ సమకూర్చాలని, కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు.ఈ శిక్షణలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బోటిమీదిపల్లె సర్పంచ్



**ఇల్లంతకుంట, ప్రభాతవారర్త**

మండలంలోని బోటిమీదిపల్లి గ్రామ సర్పంచ్ గౌరవేణి శివాని సుమన్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.స్థానిక ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అంతే కాకుండా ఉప సర్పంచ్ లతిక నరేష్,వార్డు సభ్యులు గౌరవేని పర్శరాములు,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దురుమట్ల రాములు, సభ్యులు గొడుగు నర్సింగం,దుర్గయ్య, రాజయ్య,దేవయ్య, లచ్చయ్య,లక్ష్మారెడ్డిలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య,సర్పంచులు మామిడి రాజు,కాత మల్లేశం,అరుకాల నవీన్,నేరెళ్ల విజయ్,రమేష్ పాల్గొన్నారు

# ఆన్లైన్ ద్వారా ఇసుక బుకింగ్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ఆన్లైన్ ద్వారా ఇసుక బుకింగ్ చేసుకోవాలని గంభీరావుపేట తహసిల్దార్ మారుతి రెడ్డి శనివారము ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "తెలంగాణ మన ఇసుక వాహనం" పథకం ద్వారా ఇసుక సరఫరాను పారదర్శకంగా, సులభంగా తక్కువ ధరలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు.ప్రజలు మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించినట్లు వివరించారు. తద్వారా అక్రమ రవాణా నివారించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ద్వారా ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఇసుక బుకింగ్,ప్రభుత్వ నిర్ధారిత ధరల ప్రకారం సరఫరా,నమోదు చేసిన వాహనాల ద్వారా ఇంటి వద్దకు ఇసుక సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు. దీని ద్వారా అక్రమ ఇసుక రవాణా నియంత్రణ జరుగుతుందని తెలిపారు. ఇసుక కావలసిన ప్రజలుఇసుక బుకింగ్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి నమోదు చేసుకోవాలని కోరారు. అనధికారిక వ్యక్తులు లేదా మధ్యవర్తులను ఆశ్రయించకూడదని తెలిపారు. ప్రతి అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు

# ఓ పి ఎస్ విధానం అమలు చేయాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

ఓ పి ఎస్ విధానం అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా టి ఎస్ సి పి ఎస్ ఈ యు జిల్లా అధ్యక్షులు శ్రీ.రేగుల సంజీవ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన సమావేశంలో సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఆర్థిక అనిశ్చితి ప్రభావం వల్ల సిపిఎస్ విధానంలో ఉద్యోగుల ఖాతాల్లో జమ అయ్యే నిధులు తగ్గిపోతున్నాయి అన్నారు . ఉద్యోగుల భవిష్యత్తుకు తీవ్రమైన అన్యాయం అని ఆందోళన వ్యక్తం చేశారు.సిపిఎస్ విధానం ఉద్యోగుల భద్రతను హరించే విధంగా ఉందని, అందుకే పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ అత్యవసరమని తెలిపారు.ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్పీడీసీఎల్ నుంచి 'సెస్'ను కాపాడుకుందాం

### ....మహాజన సభలో ఏకగ్రీవ తీర్మానం

**సిరిసిల్ల బ్యూరో , ఏప్రిల్ 04, ప్రభాతవార్త**

సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) ఉనికిని కాపాడుకునేందుకు, సంస్థ లైసెన్స్‌ను పునరుద్ధరించుకునేందుకు చట్టపరంగా ఎంతటి పోరాటానికైనా సిద్ధమని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు స్పష్టం చేశారు. శనివారం జరిగిన సెస్ 52వ మహాజన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సంస్థను ఎన్పీడీసీఎల్‌లో విలీనం కాకుండా అడ్డుకోవాలని, స్వయంప్రతిపత్తిని కాపాడుకోవాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.అభివృద్ధి పథంలో సెస్‌గడిచిన ఐదు దశాబ్దాలుగా సెస్ సంస్థ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలిచిందని రామారావు గుర్తుచేశారు. ప్రస్తుతం 3,01,557 మంది వినియోగదారులతో సంస్థ ఎంతో బలోపేతంగా ఉందని, వినియోగదారుల సహకారంతోనే ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. ప్రారంభంలో తలసరి విద్యుత్ వినియోగం కేవలం 25 యూనిట్లు ఉండగా, నేడు అది 1858 యూనిట్లకు పెరగడం సంస్థ సాధించిన ప్రగతికి నిదర్శనమని కొనియాడారు.

### వ్యవసాయ రంగానికి వెన్నుదన్ను

జిల్లాలోని రైతాంగానికి సెస్ అందిస్తున్న సేవలు అమోఘమని చైర్మన్ తెలిపారు. ప్రస్తుతం సంస్థ పరిధిలో 79,315 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, వీరికి నిరంతరాయంగా విద్యుత్ అందిస్తూ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతున్నామని వివరించారు. ఇంతటి భారీ నెట్‌వర్క్ ఉన్న సంస్థను ప్రభుత్వ రంగ సంస్థలో విలీనం చేయడం వల్ల స్థానిక ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

### మహాజన సభ ఏకగ్రీవ మద్దతు

ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు మరియు వినియోగదారులు చైర్మన్ రామారావు ప్రతిపాదనలకు పూర్తి మద్దతు తెలిపారు. సెస్ ఉనికిని కాపాడుకోవడమే లక్ష్యంగా పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సమావేశం ముగింపులో 52వ మహాజన సభ తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, డైరెక్టర్లు దిడ్డి రమాదేవి, దార్ణం లక్ష్మీనారాయణ, మల్లు గారు రవీందర్ రెడ్డి, గౌరనేని నారాయణరావు, చందుపట్ల అంజిరెడ్డి, వరుస కృష్ణ హరి, మాడుగుల మల్లేశం, శ్రీనివాసరావు, గంగారం, నామాల ఉమా, ఆకుల దేవరాజం, కొత్తపల్లి సుధాకర్, బిక్షపతి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.

# పంటకు బీమా లేదు...ప్రభుత్వ నుండి పరిహారము రాదు

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎకరా 20 వేలు నష్టపరిహారం అందించాలి

ఆంక్షలు లేకుండా రైతు భరోసా అందించాలి

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**రాయికల్ ప్రభాతవార్త:**

పకృతి వైపరీత్యంతో మొక్కజొన్న,మామిడి పంట నష్టపోయిన రైతులకు పంటకు బీమా చేయలేదు ప్రభుత్వ నుండి పరిహారము అందడం లేదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీమంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న,మామిడి పంటలకు భీమ పథకం అమలు లేనందున పకృతి వైపరీత్యంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేలు నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మేలు కలిగే రైతు భరోసాను ఆంక్షలు లేకుండా ఎకరాకు 6000 అందించి రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఆరుతడి పంటలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఇటీవల ఇబ్రహీంపట్నంలో ప్రారంభించి తూకం కు సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని తూకం వెయ్యడంలో జాప్యం జరుగుతుందన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర పొందేందుకు ఆరుతడి పంట రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతు బీమా పథకంతో 60 లక్షల మంది రైతులకు బీమా వర్తిస్తుందని అన్నారు. రైతు బీమా సౌకర్యం పొందలేని కుటుంబాలకు ఇందిరమ్మ సమగ్ర కుటుంబ బీమా పథకం యజమానికి కాకుండా కుటుంబాన్ని యూనిట్ గా చేసుకొని కోటి 10 లక్షల మంది తెల్ల రేషన్ కార్డు దారులు బీమా అందించాలన్నారు. ఏప్రిల్ 15 రైతుల పంటలకు ఎస్సారెస్పీ నీరు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపి రాజారెడ్డి,గుర్రం మహేందర్ గౌడ్,కౌన్సిలర్ రాకేష్ నాయక్,సర్పంచ్ సంతోష్, నాయకులు చింతలపేల్లి గంగారెడ్డి,బత్తిని భూమయ్య,కొయ్యేడి మహిపాల్,గంగాధర్,దివాకర్, మొబిన్,మండ రమేష్ ,మున్ను,షాకీర్, ఖలీల్ ,రాజీవ్,శివ,రాజారెడ్డి,హరీష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## గ్రామస్తుల ముంగిటకే పశువైద్య సేవలు

సర్పంచ్ రంగు లక్ష్మణ్ చొరవతో

ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోరైతు సంక్షేమమే ధ్యేయంగా గ్రామ పంచాయతీ మరియు పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. గ్రామంలోని 4 నెలల వయస్సు దాటిన ప్రతి బర్రె, ఆవు, ఎద్దు మరియు దూడకు ఈ టీకాలను అందిస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రంగు లక్ష్మణ్ మాట్లాడుతూ, పాడి రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలంటే పశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. పశువులకు వ్యాధులు సోకకముందే టీకాలు వేయించడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని భావించి, ప్రత్యేక చొరవతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ స్వయంగా పర్యవేక్షిస్తూ, ప్రతి పశువుకు టీకా అందేలా చూడటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సర్పంచ్ కృషికి అభినందనలు తెలుపుతున్నారు.పశువైద్య అధికారులు వెటర్నరీ డాక్టర్ సునీల్, మరియు గణేష్ మాట్లాడుతూ, ఈ టీకా కార్యక్రమం ఈరోజు మరియు రేపు (రెండు రోజుల పాటు) కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగు లక్ష్మణ్,ఉప సర్పంచ్ జక్కుల నాగరాజుపశుసంవర్ధక శాఖ వైద్యులు సునీల్, గణేష్,మరియు సిబ్బందివార్డు సభ్యులు శ్రీనివాస్, మల్లేశం మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-సంక్షేమ పథకాల అమలులో ముందంజ

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుమొక్క జొన్న కొనుగోలు కేంద్రం గిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆద్వర్యం లో జగిత్యాల వ్యవసాయ మార్కెట్ లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందిగా ఉన్నా అన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుంది.జిల్లా లో 46 వేల ఎకరాల్లో,నియోజకవర్గం 14 వేల ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేశారు.రైతులకు ఇబ్బంది లేకుండావ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని కోరగానే సానుకూలంగా స్పందించి మక్కల కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయటం జరిగింది.కేంద్రం మద్దతు ధర 2400 గా పెట్టినా కేంద్రం మక్కలు కొనుగోలు చేయటం లేదు.మొక్కజొన్న పంట కేంద్రం కొనుగోలు చేయాలి మద్దతు ధర అందజేయాలి.తెలంగాణ మార్క్ ఫెడ్ 10 వేల కోట్ల నష్టాల్లో ఉంది.రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.రైతులు ఒకే రకమైన వరి లాంటి పంట కాకుండా ఇతర పంటల సాగుపై మొగ్గ చూపాలి...ఆయిల్ ఫామ్ పంట సాగు తో లాభదాయకం..టన్ను కి 23 వేల తో రైతుకు లాభం కలుగుతుందని అన్నారు.అంతర్ పంట గా కోకో పిట్ కూడా వేసుకోవచ్చు...ఫామ్ ఆయిల్ పంట సాగు తో ఫామ్ ఆయిల్ ధర నేడు బంగారం లా ఉంది.ప్రపంచ మార్కెట్ లో రూపాయి విలువ తగ్గింది.మన దేశంలో 1 లక్ష కోట్ల ఆయిల్ దిగుమతులు జరుగుతున్నాయి. ౖతులు దేశానికి వెన్నెముక...ఇతర పంటల సాగు పై రైతులు ఆలోచన చేయాలని,దేశం పై దిగుమతుల భారం తగ్గించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఏఎంసి ఛైర్మన్ గడ్డం నారాయణరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ ఏఎంసి ఛైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి మార్కెటింగ్ ఎ డి ప్రకాష్ డి ఏ ఓ భాస్కర్ మార్క్ ఫెడ్ డి ఎం హబిబ్ ఎమ్మార్వో రామ్మోహన్ ఏఎంసి వైస్ చైర్మన్ సయ్యద్ అఖిల్,చిక్కులభూమయ్య ,మహేశ్వర్ రావు, బాలే శంకర్, సురేందర్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ లు,కౌన్సిలర్ లు,సర్పంచులు, నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ఘటనపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి ప్రజాస్వామ్యానికి ముప్పు

పులి వెంకటేష్ గౌడ్



**కొడిమ్యాల,ప్రభాతవార్త:**గజ్వేల్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ కొడిమ్యాల మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ శనివారం పాత్రికేయులతో మాట్లాడారు. ఈ దాడి ప్రజాస్వామ్యంపై నేరుగా జరిగిన దాడిగా ఆయన అభివర్ణిం చారు. గజ్వేల్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకి కాంగ్రెస్ నాయకులు బలవంతంగా ప్రవేశించి సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను ఏర్పాటు చేయడం, కార్యాలయంపై దాడి చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించే విధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధుల కార్యాలయాలకే భద్రత లేకపోతే సాధారణ ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించిన ఆయన, కాంగ్రెస్ పాలనలో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులపై దాడులు నిత్యకృత్యంగా మారాయని విమర్శించారు. హేట్ స్పీచ్ బిల్ పేరుతో ప్రతిపక్షాల స్వరాన్ని అణచివేస్తూ, మరోవైపు గూండాలతో దాడులు చేయించడం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని తీవ్రంగా మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ గూండా రాజ్యాన్ని అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో రాజకీయ పర్యటనలు, ఎన్నికల ప్రచారాల్లో నిమగ్నమై రాష్ట్ర పరిపాలనను పూర్తిగా నిరక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిదని ఆయన నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులకు కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా అనే అనుమానం వ్యక్తం చేసిన ఆయన ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించి, ప్రస్తుతం ఉన్న ప్రజాస్వామ్యాన్ని కూడా ఖూనీ చేస్తోందని విమర్శించారు. ఇలాంటి దాడులు వెంటనే ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి

# లక్ష్మీ, గోదా,సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రథమ వార్షిక ఉత్సవ వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



పట్టణంలో జిల్లా కేంద్రం నిజామాబాద్ రోడ్‌లోని, గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలో గత సంవత్సరం నిర్మింపబడిన, శ్రీ లక్ష్మీ, గోదా,సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, ప్రథమ వార్షిక ఉత్సవ వేడుకలు, ఘనంగా నిర్వహిం చారు. ఉదయం సత్సంగం, భజనలు, మహాహారతి, అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. అనంతరం స్థాపిత 108 కలశాలతో స్వామి మూలమూర్తికి అభిషేకం,ఫల, పంచామృత, అభిషేకం, జరిగింది. అవభృత స్నానం, మంత్రపుష్పం, అలంకరణ, అనంతరం మహా హారతి జరిగింది. హోమం,పూర్ణాహుతి, శ్రీ లక్ష్మీ, గోదాదేవి, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వచ్చిన భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం చేశారు.



ఈనాటి కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య, వాస్తు, పౌరాణిక, పండితులు, శ్రీమాన్ నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక, శ్రీమాన్ నంబి వాసుదేవాచార్య కౌశిక, ఆలయ అర్చకులు రాంజీ మహారాజ్, రాహుల్ మిశ్రా, మరియు గోసం గారి అజయ్ శర్మ, ఆచి శ్రీ విష్ణు చరణ్ ఆచార్య, ఆచి శ్రీరంగ వైభవ్ ఆచార్య, ఆలయ నిర్వహకులు యాంసాని మహేష్, సుజాత, దంపతులు తవుటు రామచంద్రం, భక్తులు మాతలు, కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ సాధన సభ్యుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

తెలంగాణ మాజీ శాసనసభ్యులు ఎదుర్కొంటున్న ఆరోగ్య కార్డుల సమస్యలు ఇతర పెండింగ్ అంశాలను తక్షణమే పరిష్కరించాలని శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతి అధికారులను ఆదేశించారు.శనివారం మాజీ మంత్రులు రాజేశం గౌడ్, నెరెళ్ల ఆంజనేయులు అసెంబ్లీ కార్యదర్శిని కలిసి పలు సమస్యలపై చర్చించారు.మాజీ ఎమ్మెల్యేలకు వైద్య సేవల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను,హెల్త్ కార్డుల పునరుద్ధరణలో జరుగుతున్న జాప్యాన్ని మాజీ మంత్రులు ఈ సందర్భంగా కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రెండ్ల తిరుపతి,వెంటనే ఆరోగ్య శాఖ కార్యదర్శితో ఫోన్లో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం లెజిస్లేటివ్ అధికారులు రఘుమా రెడ్డి,శ్రీనివాస్ ప్రసాద్‌లను పిలిపించి, మాజీ ప్రజాప్రతినిధుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

# శాతవాహన వీసీ అక్రమాలపై ఎంక్వైరీ చేయాలి

### ప్రశ్నిస్తే అర్బన్ నక్సలైట్లని వేధించడం తగదు

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ఔట్ సోర్సింగ్,పార్ట్ టైం, ఉద్యోగాల నియామకం,ఇతర అభివృద్ధి పనుల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి ఆరోపించారు.ఈ విషయాలపై ప్రభుత్వం వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ సమస్యలపై ప్రశ్నిస్తే అర్బన్ నక్సలైట్ల నిందలు వేస్తున్నారని విమర్శించారు. నిరాధార ఆరోపణలతో యూనివర్సిటీ అకడమిక్ వాతావరణాన్ని దెబ్బతీస్తున్న వ్యక్తులపై వీసీ,రిజిస్ట్రార్ ఎందుకు మోనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. పోలీస్ ఉన్నతాధికారులు ఒకవైపు కరీంనగర్ లో అర్బన్ నక్సలైట్లు ఎవరూ లేరని చెప్తుంటే.. విద్యార్థుల్లో గందరగోళం సృష్టిస్తూ యూనివర్సిటీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న వ్యక్తులపై యూనివర్సిటీ ఆఫీసర్లు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇలాంటి ప్రచారంతో వచ్చే విద్యా సంవత్సరం యూనివర్సిటీలో కొత్త అడ్మిషన్లు తీసుకోకుండా విద్యార్థులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందన్నారు..యూనివర్సిటీలో ఒకరిద్దరు అధికారుల ఇష్టాను



సార నిర్ణయాలు, నియామకాలు కొత్త నిర్మాణాల్లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. యూనివర్సిటీలో ఫుల్ ఈసీ లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఇలాంటి అవకతవకలను ప్రశ్నిస్తే ఇలా అర్బన్ నక్సలైట్లు ఉన్నారంటూ ప్రకటనలు చేయడం ద్వారా యూనివర్సిటీ ప్రతిష్ట దిగజారే అవకాశం ఉందన్నారు. విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీ లో జరుగుతున్న పరిణామాలపై సమీక్ష నిర్వహించి యూనివర్సిటీలో తప్పులు చేస్తూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే యూనివర్సిటీలో అంతర్గతంగా జరుగుతున్న వ్యవహారాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అల్గునూర్ 8వ డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం తమ్ముడు మరణించంగా విషయం తెలుసుకున్న మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాడా సానుభూతి తెలిపి పరామర్శించడం జరిగింది. కార్యక్రమం లో వెంట బెజ్జంకి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, జిల్లా బ్యాంకు డైరెక్టర్ సింగిరెడ్డి స్వామి రెడ్డి,8వ అధ్యక్షులు సల్ల మహేందర్,మాజీ ఎంపీటీసీ అంజయ్య,సిల్ల పర్శరాం,ఎరం అనంత రెడ్డి,దీపక్, నిఖిల్,ముంజ సంపత్,శ్రీకాంత్,శ్రీనివాస్,అనిల్ తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు..

### కలెక్టర్ చిత్రా మిశ్రా;;

### జగ్జీవన్ విగ్రహం వద్ద ఏర్పాట్ల పరిశీలన..

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

జిల్లా యంత్రాంగం తరఫున ఆదివారం నిర్వహించనున్న స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల నేపథ్యంలో శనివారం కరీంనగర్ ప్రభుత్వ ప్రధానాస్పత్రి సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద చేపట్టిన



ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు తగిన సూచనలు చేశారు. జయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్ల విషయంలో పక్కాగా వ్యవహరించాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఘనంగా జయంతి వేడుకలను అందరి సహకారంతో జరుపుకుందామని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 900 గంటలకు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద పూల మాల అలంకరణ ఉంటుందని పేర్కొన్నారు. ఆ తర్వాత జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల మున్సిపాలిటీ యందు బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనుపురం శ్రీకర్ వివాహ వేడుకకు హాజరై దంపతులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్వీరి వెంట కౌన్సిలర్లు మరియు అధికారులు ఉన్నారు.

## పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి..

### అర్హులైన దళితులకు సబ్సిడీ రుణాలు అందించాలి.

### .కలెక్టర్ చిత్రా మిశ్రా

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త*

:నిరుద్యోగ దళితులకు సబ్సిడీ రుణాలను పారదర్శకంగా అందించాలనీ, పకడ్బందీగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 2025 26ఆర్థిక సంవత్సరం ఎస్సీ యాక్షన్ ప్లాన్ అమలుకు జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తెలిపింది. సబ్సిడీ రుణాల పంపిణీ లబ్ధిదారుల ఎంపిక అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అధికారులు సబ్సిడీ రుణాలను అర్హులైన దళితులకు పారదర్శకంగా అందించాలన్నారు.టూ వీలర్స్ 169 వాహనాలు 90శాతం సబ్సిడీ, 83 త్రీ వీలర్స్ వాహనాలు 70 శాతం సబ్సిడీ, 18 సబ్సిడీ సోలార్ యూనిట్ పంపు కంట్రోల్ యూనిట్స్ 100శాతం సబ్సిడీ కింద జిల్లాకు కేటాయించారని పేర్కొన్నారు. ఈనెల 8వ తేదీ లోపు నిరుద్యోగ దళితులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ధ్రువపత్రాలను ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో అందించాలని పేర్కొన్నారు. దళితుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందిస్తున్నదనీ, ఈ అవకాశాన్ని దళితులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అన్ని విధాలుగా అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని పకడ్బందీగా సబ్సిడీ రుణాలను అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జి ఈడీ తిరుపతిరావు,పరిశ్రమల శాఖ జీఎం సాల్మాన్ రాజు,డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ రవీందర్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్, టీజీ రెడ్కో, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## గోడ పత్రిక ఆవిష్కరణ.

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ పూజ్య బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో వాల్ పోస్టర్



ఆవిష్కరించటం జరిగింది. ఈనెల ఐదున జరిగే బాబు జగ్జీవన్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని కోరారు జిల్లా కేంద్రంలో జరిగే సభకు దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దళితుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రేణికుంట సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, బిజెపి మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి, అంబేద్కర్ సంఘం, దళిత సంఘంల నాయకులు మాతంగి లక్ష్మణ్, కనకం రాములు, సముద్రాల లక్ష్మణ్, కన్నం లక్ష్మణ్, మేడి అంజయ్య గూడ కమలాకర్, బూడిద వినోద్ కుమార్, దామెర సత్యం, సదానందం, రవీందర్, లింగం కుమార్, కర్ర మణికంఠ, వారణాసి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ఆర్టీసీ స్థలాన్ని పరిశీలించిన ఆర్ఎం, సిఈ

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న బస్టాండ్ ఆవరణలోని మహనీయుల విగ్రహాల



ముసుగులను, ఆర్టిసి స్థలాన్ని సిఈ కవిత, కరీంనగర్ ఆర్ఎం రాజు, సీఐ రవీందర్ శనివారం పరిశీలించారు. ఆర్టీసీకి కేటాయించిన స్థలం వివరాలు తెలుసుకొని, ప్రస్తుతం ఉన్న స్థలాన్ని చూశారు. ఆర్టీసీ స్థలంలో అనుమతి లేకుండా మహనీయుల విగ్రహాల ఏర్పాటు చేయడంపై గత కొంతకాలంగా నెలకొన్న వివాదం ఇప్పటికీ కొనసాగుతుంది. ఇటీవల జిల్లా అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో పరిశీలించారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, 14న అంబేద్కర్ జయంతి ఉన్న సందర్భంగా ఆర్టీసీ అధికారులుపటిష్టమైన భద్రత చర్యలు చేపడుతున్నారు.

## సహారా ఇండియా డబ్బులు ఇప్పించాలి.

*ప్రభాతవార్త కోనరావుపేట*

సహారా ఇండియా కంపెనీలో డిపాజిట్ చేసుకున్న లబ్ధిదారులకు తిరిగి డబ్బులు ఇప్పించాలని సిపిఎం జిల్లా సభ్యురాలు జవ్వాజి విమల కోరారు. శనివారం సహారా ఇండియా కంపెనీలో డిపాజిట్ చేసిన లబ్ధిదారులతో కలిసి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కూలీలు, కార్మికులు సహారా ఇండియా కంపెనీలో పైసా పైసా కూడా పెట్టి డిపాజిట్ చేసుకున్నారని అన్నారు. ఆ కంపెనీకి సంబంధించిన కార్యాలయాలు మూసివేశారని ఆరోపించారు. ఎలాగైనా డిపాజిట్ చేసిన డబ్బులను లబ్ధిదారులకు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు బొమ్మరాజు శ్రీరాములు గణేష్ శ్రీలత, పద్మ, దేవవ్వ, శ్రీనివాస్, బాలయ్య, లావణ్య, సప్న తదితరులు ఉన్నారు.

# డంపింగ్ యార్డు ఏర్పాటు ప్రజల ప్రాణాలకు ముప్పు..

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

### కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అనాలోచిత చర్య..

### మా బిజెపి పార్టీ మొదటి నుండి వ్యతిరేకిస్తుంది..

### తక్షణమే రద్దు చేసుకోవాలి..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత విధానాల వల్ల వరంగల్, కరీంనగర్ కార్పోరేషన్‌ల పరిధిలోని చెత్త, చెదారాన్ని తీసుకువచ్చి సిర్సపల్లి గ్రామ సమీపాన చెత్తపై ప్రజల చితిపేరుస్తున్నారని, ఇది అనాగరిక చర్యఅని భారతీయ జనతా పార్టీ మొదటి నుండి హుజురాబాద్ సమీపాన డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తు వస్తుందని ఇది ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని పంట పొలాలు పశుపక్షాదులు పరిసర ప్రాంతాలు సర్వనాశనమైపోతాయని, కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా దుయ్యబట్టారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నుండి ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి రథోత్సవానికి బయలుదేరి వచ్చిన కేంద్రమంత్రి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, బిజెపి పార్టీ శ్రేణులు హుజురాబాద్ ప్రాంతంలోని సిర్సపల్లి సమీపాన ఉన్న డంపింగ్ యార్డును కాలినడకన వచ్చి పరిశీలించారు. ఆయన వెంట హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి, పలువురు సిఐలు బందోబస్తుగా వచ్చారు. హుజురాబాద్ గుట్ట వెనుకాల సిర్సపల్లి ఆ సమీపాన ఉన్న రంగాపూర్ గ్రామాలతో పాటు సుమారు 20-30 గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతారని పరిసరాలు కలుషితమైపోతాయని బండి సంజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేసారు. గతంలో ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులకు ప్రజల సమస్యలపై, ప్రజల ప్రాణాలపై వారికి అవగాహన లేదని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. మొదటి నుండి హుజురాబాద్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటును భారతీయ జనతా పార్టీ వ్యతిరేస్తుందని జనవాసాల మద్యలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం దుర్మార్గపు చర్యఅని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గత పాలకులు ప్రతిపాదిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డు ఏర్పాటుకు పత్రికల్లో టెండర్లకు పిలవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఎక్కడైన జనవాసాలు లేని సుదూర ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసుకుని వ్యర్థ పదార్థాల నుండి విద్యుత్ శక్తి ఉత్పాదనను ఏర్పాటు చేసుకోవాలే తప్ప.. ప్రజల ప్రాణాలతో విద్యుత్ శక్తి తయారుకాదన్నారు. హుజురాబాద్ నియోజవకర్గ ప్రజలను కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకుగా చూస్తున్నారని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. హుజురాబాద్ ప్రజల న్యాయమైన ఆందోళనకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని బండి సంజయ్ తేల్చిచెప్పారు.

**యార్డు ఏర్పాటు చేస్తే ఉద్యమం తప్పదు.. హెచ్చరిక**

హుజురాబాద్ ప్రాంతంలో ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే.. ప్రజలకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని అప్పుడు జరగబోయే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే హుజురాబాద్ నియోజవకర్గ ప్రజల ప్రాణాలపై గౌరవం ఉంటే డంపింగ్ యార్డు ఏర్పాటు స్థలాన్ని స్వయంగా వచ్చి పరిశీలించాలని కేంద్ర మంత్రి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా, అమలు చేసామని చెప్పడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ అసెంబ్లీ స్థానంలో ఓడిపోతే అక్కడ ప్రజలపై ప్రతికారం తీర్చుకుంటున్నదని, అందులో భాగంగానే డంపింగ్ యార్డు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపైన ముఖ్యమంత్రికి హుజురాబాద్ నుండి సవాల్ విసురుతున్న కేరళ రాష్ట్రంలోని మీడియాను తీసుకుని వచ్చి తెలంగాణ రాష్ట్రంలో పర్యటిద్దాం.. ఆరు గ్యారెంటీలు ఎక్కడ అమలు జరిగనయో ప్రజలు తేటతెల్లం చేస్తారని బండి సంజయ్ నిప్పులు చెరిగారు.

*మహిళకు 2500 రూపాయలు, తులం బంగారం.. ఏమైంది..?*

ఆరు గ్యారెంటీలలో భాగంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి పేద మహిళకు 2500 రూపాయలు, పేదింటి ఆడపిల్లకు కళ్యాణ లక్ష్మి సొమ్ముతో పాటు తులం బంగారం, చదువుకునే విద్యార్థినీలకు స్కూటీ, నాలుగు వేల రూపాయల ఆసరా పెన్షన్‌లు, విద్యార్థులకు 5లక్షల రూపాయల భరోసా కార్డు, నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయల భృతి, కౌలు రైతులు, రైతు కూలీలకు రైతు భరోసా అమలు చేయలేదని హుజురాబాద్‌లో నిరుపిస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. ఋజువైతే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామాకు సిద్ధమా..? అని ప్రశ్నించారు. బీహార్, డిల్లీ ఎన్నికల్లో మోది చేసిన అభివృద్ధి పనుల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన అబద్దాలకు విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించారని బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కేరళలో చెబుతున్న అబద్దాలకు అక్కడ కాంగ్రెస్ ఓడిపోతుందని బండి సంజయ్ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు కనుమల్ల గణపతి, ఆకుల రాజేందర్, పలు మండలాల బిజెపి అధ్యక్షులు, నాయకులు వెంట ఉన్నారు.





## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

మండలంలోని చెల్పూర్ - శాలపల్లి ఆరోగ్య కేంద్రాలను, ఆయుష్మాన్ కేంద్రాలను శనివారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సందర్శించి తనిఖీలు చేశారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ వాలిడేషన్ లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మౌలిక సదుపాయాలు, వసతులను అంచనా వేసి నివేదిక ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని హుజురాబాద్ ఇంచార్జ్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. నేషనల్ హెల్త్ సిస్టం రీసోర్స్ సెంటర్ లో సమీక్ష జరిపి లోటుపాట్లను బ్యాక్ లాగ్స్ ను సరిచేసి అవసరమైన చోట ప్రత్యక్షంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డిస్టిక్ క్వాలిటీ టీం సభ్యులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## టాలీవుడ్ డైరెక్టర్ గా భీంపల్లి యువకుడు బండ రమేష్..

*కమలాపూర్: ప్రభాతవార్త.*


కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన బండ రమేష్ (రామ్ నందన్) టాలీవుడ్ లో డైరెక్టర్ గా ప్రసిద్ధి చెందారు. గత 15 సంవత్సరాల నుండి చిత్రసీమలో ప్రవేశం చేసి అగ్రశ్రేణి దర్శకుల దగ్గర అసోసియేట్ డైరెక్టర్ గా పనిచేసి తాజాగా ఒక అరబిక్ చిత్రానికి దర్శకత్వం వహించి శనివారం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో తెలుగు నూతన చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ప్రముఖ నటుడు దిగవంత డాక్టర్ శ్రీహరి కుమారుడు హీరోగా చేస్తున్న చిత్రానికి బండ రమేష్ దర్శకత్వం వహించనున్నారు. దానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు శనివారం హైదరాబాదులోని రామానాయుడు స్టూడియోలో వైభవంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమానికి అతిధులుగా ప్రముఖ హీరో సాయిధరమ్ తేజ్ తో పాటు నాగబాబు కుమార్తె కొనిదల నిహారిక హాజరయ్యారు. దీనితో భీంపల్లి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షి ంచారు.







# హుజూరాబాద్ వార్త



## పంట పొలాలకు సాగునీరు అందించిన ప్రణవ్

### బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రైతులు...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

గత నెలలోనే కెనాల్ ద్వారా పంట పొలాలకు అందించే సాగునీరు బంద్ కావడంతో జమ్మికుంట పరిసర గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబును కలిసి పంట పొలాలు



చివరి దశలో ఉన్నాయని సాగు నీరు ఇవ్వాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు విన్నవించగా సానుకూలంగా స్పందించి నీటి విడుదలకు కృషి చేసిన ప్రణవ్ బాబుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అబాది జమ్మికుంట రైతులు 9ఆర్ డిబిఎం కెనాల్ పరిధిలోని మాచనపల్లి, పెద్దంపల్లి, జగ్గయ్యపల్లి, ఎడ్లపల్లి, ఆబాది జమ్మికుంట గ్రామాల పరిధిలోని రైతులు సాగు నీరు కావాలని ప్రణవ్ కు విన్నవించుకోగా వారికి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంభందిత అధికారులతో మాట్లాడి నీరు ఇచ్చారని జమ్మికుంట పరిసర ప్రాంతాల రైతుల పక్షాన ప్రణవ్ బాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## వీణవంకలో బిఅర్ ఎస్ నేత ల అరెస్ట్......

*వీణవంక, ప్రభాత వార్త:*

హైదరాబాద్ రాజధానిలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో



శనివారం సి ఐ డి అధికారుల విచారణ ఉన్నందున ఆయనకు మద్దతుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా వీణ వంక మండలం లోని బి ఆర్ ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు పోతుల నర్సయ్య, వరలక్షీ ్మ స్వామి, మాజీ ఉప సర్పంచ్ భానుచందర్ నేతలు రాజేంద్రప్రసాద్, చైతన్య, రెడ్డి రాజుల ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారిని పోలీసు లు స్వంత పూచీ కత్తుపై వదిలి పెట్టారు.

# రామగుండంలో భక్తి శ్రద్ధలతో 'రన్ ఫర్ జీసస్'

**శాంతి, ప్రేమలే మార్గమని చాటిన క్రైస్తవ సోదరులు**

**పావురాలను గాలిలోకి ఎగురవేసి ర్యాలీని ప్రారంభించిన మేయర్**

**5 ఇన్‌క్లైన్ నుంచి గోదావరిఖని వరకు**

**ఆధ్యాత్మిక శో లోక కల్యాణం కోసం చౌరస్తాలో ప్రత్యేక ప్రార్థనలు**

గోదావరిఖని ,ప్రభాతవార్త:





సమాజంలో శాంతి, ప్రేమ, ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా రామగుండం నియోజకవర్గంలో శనివారం ఖరన్ ఫర్ జీసస్ఖి కార్యక్రమం వైభవంగా జరిగింది. ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో వందలాది మంది క్రైస్తవులు, దైవజనులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం తెల్లవారుజామున 5 ఇన్‌క్లైన్ చౌరస్తా వద్దకు చేరుకున్న క్రైస్తవ సమూహంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా హాజరై, ప్రార్థనల అనంతరం శాంతికి ప్రతీకగా పావురాలను గాలిలోకి ఎగురవేసి ర్యాలీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. క్రీస్తు చూపిన ప్రేమ, శాంతి మార్గాలు సమాజానికి దిక్సూచి అని, శాంతియుత సమాజ నిర్మాణంలో క్రైస్తవ సమాజం ఎల్లప్పుడూ కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. 5 ఇన్‌క్లైన్ నుంచి ప్రారంభమైన ఈ రన్, పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా సాగి గోదావరిఖని చౌరస్తాకు చేరుకుంది. దారిపొడవునా భక్తి గీతాలు ఆలాపిస్తూ, దేవుని సువార్త సందేశాలను చాటిచెప్పారు. వివిధ చర్చిలకు చెందిన పాస్టర్లు, నాయకులు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు.ర్యాలీ ముగింపులో గోదావరిఖని చౌరస్తా వద్ద భారీ బహిరంగ ప్రార్థన నిర్వహించారు. పట్టణ ప్రజల క్షేమం, శాంతి స్థాపన మరియు సమాజ శ్రేయస్సు కోరుతూ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవుని కృప ప్రతి ఇంటికీ చేరాలని దైవజనులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐపీఎఫ్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ ఎం. మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డిలైట్ నతనియేల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దాస్, జాయింట్ సెక్రటరీ ప్రజార్షి, ట్రెజరర్ థామస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రవి వర్మ, ప్రసన్న, ప్రభాకర్, ఎఫ్రాయిమ్, శాంతి రాజు పాల్గొన్నారు. వీరితో పాటు సీనియర్ దైవజనులు మేరక్క, ఐజయ్య, నిరీక్షణ్, రాయప్ప రెడ్డి, నాయకులు జిమ్మి బాబు, దయానంద్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ రూట్ ప్రయాణాలపై భారీ జరిమానాలు విధించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాంగ్ రూట్ ప్రయాణాలపై భారీ జరిమానాలు విధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ లక్ష్యంగా రంగంపల్లి రోడ్డు, మార్కెట్ యార్డ్, కునారం రోడ్డు, సుల్తానాబాద్‌లోని వివిధ ప్రాంతాల వద్ద మీడియన్ ఓపెనింగ్‌లను 10 రోజుల పాటు క్లోజ్ చేసి పరిశీలించాలని సూచించారు. రాంగ్ రూట్ ప్రయాణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున వీటి నివారణకు సాంకేతిక పరిజ్ఞానం వాడుకోవాలని, రాంగ్ రూట్ లో ప్రయాణించే వాహనదారులకు భారీ జరిమానాలు విధించాలని అన్నారు. రహదారి పక్కన ఇటుక బట్టీల వద్ద వేగం నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాఘవపూర్, సబ్బితం గ్రామాల వద్ద మెయిన్ రోడ్డుకు జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని ఫ్లైఓవర్ వద్ద అవసరమైన చోట కాన్వెక్స్ మిర్రర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెంట ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ట్రాఫిక్ సిఐ రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త ఇంటిపై బీజేపీ జెండా ఎగురవేయాలి

**బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రతి కార్యకర్త ఇంటిపై బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏప్రిల్ 6న జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పర్యవేక్షించారు. పార్టీ జెండా గద్దెకు స్వయంగా రంగులు వేసి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్లలోని ప్రధాన చౌరస్తాలలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను మమేకం చేయాలని సూచించారు. ఆదివారం ప్రతి బీజేపీ కార్యకర్త తమ నివాసంతో పాటు తెలిసిన వారి ఇళ్లపై కూడా పార్టీ జెండా ఎగురవేసేలా చూడాలని బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి కోరారు. పండుగ వాతావరణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను విజయ వంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, నాయకులు సులువ లక్ష్మీనారాయణ, తడగొండ నరసయ్య, పాకాల నరసింహారెడ్డి, కోడూరు రమేష్, జక్కుల నరహరి, మామిడి వీరేశం, అంకరి భరత్, గంగారాజు, జక్కుల ప్రవీణ్, వెంకటేష్, నరేష్, శిలారపు కళ్యాణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికితను అభినందించిన ప్రభుత్వ విప్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఎలిగేడు మండలం, సుల్తానపూర్ గ్రామానికి చెందిన అర్చరీ క్రీడాకారిణి వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికిత ను ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శనివారం అభినందించారు. ఇటీవల బ్యాంకాక్‌లో నిర్వహించిన ఆసియా కప్ వరల్డ్ ర్యాంకింగ్ టోర్నమెంట్ స్టేజ్1లో మిక్స్డ్ టీమ్ విభాగంలో గోల్డ్ మెడల్, ఉమెన్స్ టీమ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి దేశానికి గర్వకారణమైన చికితను శివపల్లి గ్రామంలోని తన నివాసంలో స్థానిక నాయకులతో కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ రాష్ట్రానికి కీర్తి తీసుకొస్తున్న క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇతరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త

# గ్రామ స్థాయిలో ల్యాండ్ మార్క్‌లను స్పష్టంగా నమోదు చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** గ్రామ స్థాయిలో ల్యాండ్ మార్క్‌లను స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. శనివారం పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పర్యటించి అక్కడ జరుగుతున్న జనగణన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు సంబంధించి ఫిజికల్ వెరిఫికేషన్ ప్రక్రియలో ఎక్కడా తప్పులు దొర్లకూడదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. పాఠశాలలు, దేవాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వంటి గుర్తులను బ్లాక్ వారీగా ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. జనగణన ప్రక్రియను కచ్చితత్వంతో, సమగ్రంగా పూర్తి చేయాలని సంబంధిత యంత్రాంగాన్ని ఆదేశించారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్ వివరాలను పక్కా సమాచారంతో సిద్ధం చేసి నివేదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో పాటు తహసిల్దార్లు రాజయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# నేడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం రవీందర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నేడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం రవీందర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో జయంతి వేడుకలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఏప్రిల్ 5న ఉదయం 10.00 గంటలకు పెద్దపల్లి పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించనున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం రవీందర్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం రవీందర్ ఆ ప్రకటనలో కోరారు.

# మృతురాలికి నివాళులు అర్పించిన నాయకులు



**ఓదెల,ప్రభుత్వ వార్త:** ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన ఆదర్శ రైతు కొంగరి సమ్మయ్య తల్లి కీ:శే: కొంగరి గట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదినకర్మకు హాజరై ఫోటోకు పూలదండావేసి నివాళులర్పించిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె కనకయ్య, ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, కన్నెబోయిన ఓదెలు యాదవ్,జంగం కొమురయ్య, కలకొండ రాజిరెడ్డి,బొంగాని రాజయ్య గౌడ్, పాకాల కరుణాకర్ రెడ్డి,జంగ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జీనెక్స్ సీడ్స్ దొడ్డు రకం వరి పంట రష్మిక

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో శనివారం మారం శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో జీనెక్స్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో రష్మిక దొడ్డు రకం వరి గాలివానలను,రోగాలను,తెగులను తట్టుకుని అధిక దిగుబడులు ఇస్తుం దని కంపెనీ అధికార ప్రతినిధి ఏస్ఎం రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఉపసర్పంచ్ చొప్పరి నర్సింగం,చిగురు రవీందర్ రెడ్డి,నల్లల శ్యామ్,పెద్ద ఎత్తున రైతులు రావడం జరిగింది.ఈ క్షేత్ర ప్రదర్శనలో డీలర్: సాయినాథ్ సీడ్స్ రమేష్,అజయ్ జీనెక్స్ సీడ్స్ ప్రతినిధి రాజశేఖర్ ఏ ఎస్ ఏం శివకృష్ణ పాల్గొన్నారు.



# పుణ్యక్షేత్రాల మధ్య రవాణా సౌకర్యం పెంచేందుకు కృషి చేస్తున్నాం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**-వేములవాడ నుండి కాళేశ్వరం, యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాలకు బస్సు సర్వీస్ ప్రారంభం**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:
రాజన్న క్షేత్రం నుండి ఇతర పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు . బుధవారం వేములవాడ బస్ డిపో నుండి కాళేశ్వరం మరియు యాదగిరిగుట్టకు ఏర్పాటు చేసిన నూతన బస్సు సర్వీసులను ఆయన మున్సిపల్ పాలకవర్గం మరియు ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒక పుణ్యక్షేత్రం నుండి మరో పుణ్యక్షేత్రానికి భక్తులు సులభంగా చేరుకునేలా రవాణా సౌకర్యాలు పెంచుతున్నామని అన్నారు. ఇప్పటికే తిరుపతి, బొంబాయి సర్వీసులు విజయవంతంగా నడుస్తున్నాయని, భవిష్యత్తులో బాసర, భద్రాచలం క్షేత్రాలకు కూడా బస్సులు నడుపుతామన్నారు. వేములవాడ డిపోతో పాటు సిరిసిల్ల, మెట్‌పల్లి, జగిత్యాల, కోరుట్ల డిపోల నుండి సర్వీసులు పెంచాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరినామని అన్నారు. వేములవాడ బస్టాండ్ ఆధునీకరణ పనుల కోసం రూ. 1.60 కోట్లు మంజూరు అయ్యాయని, వీటితో పాటు కథలాపూర్, రుద్రంగి, చందుర్తి, కోనరావుపేట బస్సు స్టేషన్లను కూడా త్వరలోనే ఆధునీకరిస్తామని



హామీ ఇచ్చారు. గతంలో తిప్పాపూర్ బస్టాండ్ తొలగింపును అడ్డుకుని, ప్రయాణికుల పక్షాన నిలబడినానని, వేములవాడ పట్టణానికి తిప్పాపూర్ బస్టాండ్ ముక్కు లాంటిది" అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల బాటలోకి వచ్చిందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు దాదాపు రూ. 10,000 కోట్ల మేర ప్రయాణ ఖర్చులు ఆదా అయ్యాయని అన్నారు. ఉచిత ప్రయాణాల వల్ల బస్టాండ్లు ప్రయాణికులతో కళకళలాడుతున్నాయని, దీనివల్ల స్థానిక వ్యాపారాలు కూడా మెరుగుపడ్డాయని అన్నారు .రూ. 150 కోట్లతో వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులు, తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి, రోడ్డు వెడల్పు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రేషన్ కార్డు ఉన్న కోటి 15 లక్షల కుటుంబాలకు జీవిత బీమా కల్పిస్తున్నామని అన్నారు. ప్రజలందరూ సురక్షితమైన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సంస్థను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు తోపాటు ఆర్టీసీ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు

# భక్తుల భద్రతే ప్రథమ ప్రాధాన్యం

**- వేములవాడ రాజన్న ఆలయ ఈవో ఎల్.రమాదేవి**

వేములవాడ, ప్రభాతవార్త:
భక్తుల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని వేములవాడ రాజన్న ఆలయ ఈవో ఎల్.రమాదేవి అన్నారు. వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అగ్ని ప్రమాదాల నివారణపై శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 2026లో భాగంగా 99 రోజుల కార్యాచరణ కింద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్.రమాదేవి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరించారు. తెలంగాణ ప్రజా రక్షణ (ఫైర్) శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఫైర్ సేఫ్టీ డ్రిల్ ద్వారా ఫైర్ ఎక్స్టింగ్విషర్ల



వినియోగంపై ప్రాక్టికల్‌గా ప్రదర్శన ఇచ్చారు. ముఖ్యంగా దేవస్థానానికి వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని, అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్) సిబ్బందికి ఆలయ ఈవో దిశా నిర్దేశం చేశారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ ప్రదర్శన భద్రతా ఏర్పాట్లపై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఇతర భద్రతా అధికారులు పాల్గొన్నారు.

# ఆదేశాలు కాదు.. యాక్షన్‌తో చూపించిన సర్పంచ్ చింతపంటి మల్లేశం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:
వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లె గ్రామంలో నిజమైన నాయకత్వం ఎలా ఉండాలో చూపించిన ఘటన వెలుగులోకి వచ్చింది. దుబ్బ రాజన్న ఆలయం సమీపంలో ఉన్న నీటి ట్యాంక్ దుస్థితిని గమనించిన గ్రామ సర్పంచ్ చింతపంటి మల్లేశం, ఎలాంటి ఆదేశాలు ఇవ్వకుండా, ఎవరికోసం ఎదురు చూడకుండా స్వయంగా శుభ్రపరిచే పనిలోకి దిగారు.చేతులతోనే నీటి ట్యాంక్‌ను శుభ్రం చేస్తూ గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో పనిచేయడం అందరినీ ఆకట్టుకుంది. సర్పంచ్ చర్య చూసిన గ్రామ యువత, పెద్దలు కూడా ముందుకు వచ్చి శుభ్రపరిచే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించిన సర్పంచ్‌ను గ్రామస్తులు ప్రశంసించారు. నాయకుడు అంటే ఆదేశాలు ఇవ్వడం మాత్రమే కాదు, అవసరమైనప్పుడు స్వయంగా పనిలోకి దిగడం కూడా కావాలని ఈ ఘటన మరోసారి నిరూపించింది.ఇలాంటి చర్యలు గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన పెంచడంతో పాటు, ప్రజల్లో బాధ్యత భావనను పెంపొందిస్తాయని



గ్రామ పెద్దలు పేర్కొన్నారు. నాగయ్యపల్లెలో ప్రారంభమైన ఈ ఉదాహరణ ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# ఇసుక యాప్‌ను వినియోగించుకోవాలి

**ప్రభాతవార్త కోనరావుపేట:**ఇసుక రవాణా మరియు సరఫరా ప్రక్రియను పారదర్శకంగా, సులభంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన“మన ఇసుక వాహనం" యాప్‌ను వినియోగదారులు సమర్థంగా ఉపయోగించుకోవాలని కోనరావుపేట తాసిల్దార్ వరలక్ష్మి సూచించారు.శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఇసుక ట్రాక్టర్ల యజమానులకు ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ, యాప్ ద్వారా ఇసుక బుకింగ్, రవాణా వివరాలు, చెల్లింపులు వంటి అన్ని సేవలు సులభంగా పొందవచ్చని తెలిపారు.అలాగే, అక్రమ రవాణాను నివారించడానికి ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ట్రాక్టర్ యజమాని తప్పనిసరిగా యాప్‌ను వినియోగించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఇసుక ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.



# ఎస్సీ కాలనీలోని భూములకు ఎలాంటి పట్టాలు ఇవ్వద్దు

ప్రభాతవార్త కోనరావుపేట:
మండలంలోని సుద్దాల ఎస్సీ కాలనీలోని జమ్మి చెట్టు వద్ద ఉన్న భూములు కొంత మంది పట్టాలు చేసుకోవాలని చూస్తున్నారని వాటికి ఎలాంటి పట్టాలు ఇవ్వద్దని సుద్దాల సర్పంచ్ కొంటెల్లి నాగరాజు కోరారు.



శనివారం తహసిల్దార్ వరలక్ష్మికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సుద్దాల బస్టాండ్ ఆవరణలోని జమ్మి చెట్టు వద్ద ఉన్న ప్రభుత్వ భూములు కొంతమంది తప్పుడు ధ్రువపత్రాలను సమర్పించి పట్టాలు చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు సర్వే నంబర్ 300,231,232 గల భూములకు ఎలాంటి అనుమతులు ఇవ్వద్దని కోరారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు ఎర్రబెల్లి నాగరాజు, కచ్చకాయల మహేష్, బుర్ర రమేష్, ఉప్పుల గంగయ్య, ఎర్రబెల్లి విజయ్, సాయి, వంశీ, కనక సిద్దిరాజు తదితరులు ఉన్నారు.

# వేములవాడ వార్త



# మైసమ్మ చెక్‌డ్యామ్ కట్ట వెడల్పు పనులకు భూమిపూజ చేసిన సర్పంచ్ సతీష్ రెడ్డి

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలోని నామిలిగుండుపల్లి గ్రామంలో మైసమ్మ చెక్‌డ్యామ్ కట్ట వెడల్పు పనులకు సర్పంచ్ సతీష్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు.రెన్యూ సోలార్ కంపెనీ సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధి దిశగా ఈ పనులు ప్రారంభించబడుతున్నాయి అని అన్నారు.చెక్‌డ్యామ్ కట్టను వెడల్పు చేయడం ద్వారా వర్షపు నీరు మరింతగా నిల్వై భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని, రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని సర్పంచ్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో నీటి వనరులను స్థిరంగా కాపాడేందుకు ఈ పని ఉపయోగపడు తుందని అన్నారు.మైసమ్మ చెక్‌డ్యామ్ కట్ట వెడల్పు పనులు పూర్తయితే భవిష్యత్ తరాలకు నీటి సమస్య తలెత్తకుండా ఉండి, గ్రామాభివృద్ధికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి , ఉపసర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు సాగర్, ప్రవీణ్, గ్రామ ప్రజలు వెంకటి , మహేష్, నితిన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో పనులను వేగంగా పూర్తి చేయాలని సర్పంచ్ కోరారు.

# పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ వితరణ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఎంపీపీఎస్ రాం నగర్ ప్రభుత్వ పాఠశాలకు ఎన్నారై వాటర్ ప్యూరిఫైర్ వితరణ చేశారని సర్పంచ్ మిర్యాల్కర్ బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనడాలో స్థిరపడిన తాటిపల్లి అనురాగ్ రూ. 12 వేల విలువ గల వాటర్ ప్లాంట్ ను పాఠశాలకు అందించడం అభినందనీయమన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు త్రాగునీటికి పడుతున్న ఇబ్బంది నిప్రధానోపాధ్యాయులు జంగిటి రాజు అనురాధ దృష్టికి తీసుకెళ్లడంతో ప్లాంటును అందించడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలో ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు విద్యార్థులు అనురాగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళి నాయక్ ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, హెచ్ఎం జంగేటి రాజు, ఉపాధ్యాయుడు లక్ష్మీరాజు, ఉన్నారు.

# మర్రిగడ్డ మీదుగా సిరికొండకు బస్సు సౌకర్యం కల్పించాలి

చందుర్తి ప్రభాతవార్త:
వేములవాడ నుండి మర్రి గడ్డ గ్రామం మీదుగా సిరికొండకు బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గసికంటి ప్రభాకర్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ కు శనివారం వినతి పత్రం అందజేశారు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ నుండి సిరికొండ కు బస్సు సౌకర్యం కల్పిస్తే చాలామందికి లాభం చేకూరుతుందన్నారు. మర్రిగడ్డ, ఎన్గల్, బండపల్లి గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం కల్పిస్తే చందుర్తి మండల కేంద్రానికి వెళ్లే ప్రజలకు ఎంతో సౌకర్యం ఉంటుందని వినతి పత్రంలో పేర్కొన్నారు, వెంటనే ఈ రహదారిలో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిపో మేనేజర్ ను ఆదేశించారు, త్వరలోనే ఈ రూటులో బస్సు ప్రారంభిస్తామని డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లాండే తిరుపతి , పసుల సంతోష్, పడమటి గంగారం ఉన్నారు.

# అలరించిన సుల్తానాబాద్ అల్ఫోర్స్ 'గ్లిట్జ్'

సుల్తానాబాద్, ప్రభాతవార్త:





పట్టణంలోని అల్ఫోర్స్ స్కూల్ మైదానం లో శనివారం 'గ్లిట్జ్'పేరిట నిర్వహించిన వార్షికోత్స వ వేడుకలు అలరించాయి. వేడుకలను విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి,ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ తో కలిసి గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సమగ్రంగా విశ్లేషణాత్మకంగా సాధన చేయాలని తద్వారా విజయాలను సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం వార్షికోత్సవ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వార్డ్ నుండి కౌన్సిలర్లు గాదాసు మంజుల, చింతల రాజు, ప్రభాకర్, సాయిరి మహేందర్, అబ్బాయి గౌడ్, కందునూరి కుమార్, ఐల రమేష్, అల్లే రవి, కందుకూరి ప్రకాష్ రావు, జరిగే శ్రీనివాస్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు జోష్ను నింపాయి.

## ఏఐటీయూసిపై విమర్శలు తగవు

కార్మిక హక్కుల కోసం నిరంతర పోరాటమే లక్ష్యం

ఏఐటీయూసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మిక వర్గ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏఐటీయూసి పై స్వార్థ ప్రయోజనాల కోసం యూనియన్‌లు మారే వారు విమర్శలు చేయడం సరైంది కాదని ఏఐటీయూసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ–1 ఏరియాలోని ఓసిపి-5 వద్ద కార్మికులను కలిసి ఇటీవల మార్చి 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిర్వహించిన ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ సింగరేణిలో కార్మికుల హక్కుల సాధనతో పాటు సంస్థ పరిరక్షణ కోసం ఏఐటీయూసి నిరంతరం పోరాటం చేస్తూ వస్తోందని చెప్పారు. అయితే కొన్ని కార్మిక సంఘాలు మరియు స్వార్థ ప్రయోజనాల కోసం యూనియన్‌లు మారే వ్యక్తులు అవగాహన లేకుండా ఏఐటీయూసి మరియు దాని నాయకులపై విమర్శలు చేయడాన్ని ఆయన ఖండించారు. ప్రభుత్వానికి, యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తూ కొన్ని సంఘాలు కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన విమర్శించారు.ఏఐటీయూసి పోరాటాల ఫలితంగానే నేడు సింగరేణి కార్మిక వర్గం అనేక హక్కులను అనుభవిస్తున్నదని పేర్కొన్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, నాయకులు భక్తి శ్రీనివాస్, చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

ముత్తారం, ప్రభాతవార్త:



మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ముత్తారం మండల కేంద్రంలో పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం శనివారం ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్యులు 1536 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 717 మంది కంటి అద్దాలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా 491 మందికి క్యాటరాక్ట్ గుర్తించి, ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, బ్లాక్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్ రావు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కాంగ్రెస్ నాయకులు బుచ్చం రావు, గాదం శ్రీనివాస్, తూటి రఫీ, సర్పంచ్‌లు చొప్పరి సంపత్, తదితరులున్నారు. ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ మావోయిస్టు నేత మల్ల రాజిరెడ్డిని కలిసిన మాజీ ఎంపీపీ

రామగిరి ప్రభాతవార్త:



మాజీ మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యులు మల్ల రాజిరెడ్డి మంథని ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శనివారం రామగిరి మండలం మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా రాజిరెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు ప్రాంతీయ పరిస్థితులు వ్యక్తిగత విషయాలు పాత జ్ఞాపకాలు గురించి మాట్లాడుకున్నారు. మాజీ మావోయిస్టు నాయకుడిగా ఒకప్పుడు ప్రాధాన్యం పొందిన మల్లా రాజిరెడ్డి ప్రస్తుతం సాధారణ జీవితం గడుపుతూ కుటుంబ సభ్యులు స్నేహితులతో సమయం గడుపుతున్నారు.

## వయోభారం,అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

అనారోగ్య సమస్యలు తాళలేక,వయోభారంతో మనస్తాపం చెందిన ఓ వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగిత్యాల మండలం రూరల్ గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల మండలం రూరల్ చెల్గల్ గ్రామానికి చెందిన బొల్లారం రాజం 67,గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన ఆయన,గత నెల 30వ తేదీ సాయంత్రం సమయంలో తన పొలం వద్ద పురుగుల మందు తాగారు.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.అక్కడ చికిత్స పొందుతూ రాజం నిన్న రాత్రి సమయంలో తుదిశ్వాస విడిచారు.మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు తో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ధర్మపురి వార్త

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

ధర్మపురి,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని బురుదేశ్ పల్లె గ్రామ సర్పంచ్ రేణు బుచ్చవ్వ అన్నారు.బురుదేశ్ పల్లె గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులలో ఒకరు నవోదయలో సీటు సాధించగా, మరో ఇరువురు విద్యార్థులు గురుకుల పాఠశాలలో సీట్లో సాధించడంతో సదరు విద్యార్థులను ఆమె అభినందించారు. అనుమల్ల శివతేజ, దొనకంటి సహస్ర, వేముల మనస్విక లను పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జాడి రాజేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందుపట్ల రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం

-బిఆర్ఎస్‌వి అధ్యక్షుడు చందు



**గొల్లపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ గారి క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు అవారి చందు తీవ్రంగా ఖండించారు.ఈ ఘటన రా ష్ట్రంలో శాంతిభద్రతలు సక్రమంగా లేవన్న విషయానికి నిదర్శనమని ఆయన పేర్కొ న్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ కార్యాలయంపై దాడి చేయడం అంటే తెలంగాణ ప్రజల గౌరవాన్ని అవమాన పరిచినట్టేనని మండిపడ్డారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎప్పటికీ సహించరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత కార్యాలయంపై దాడి జరగడం ఆందోళనకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.అధికార అహంకారంతో కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటుతున్నారని ఆయన అన్నారు. ఇటీవల క్యాతనపల్లి వద్ద మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌పై దాడి జరగడం, ఇప్పుడు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కార్యాలయంపై దాడి జరగడం సిగ్గుచేటని విమర్శించారు.ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను భయపెట్టేందుకు ఇలాంటి దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు త్వరలోనే ఇలాంటి చర్యలకు తగిన సమాధానం ఇస్తారని అన్నారు.

## ఇబ్రాజపల్లిలో జోగు ఎత్తిన గౌడ సంఘం సభ్యులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ఇబ్రాజపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు సందర్భంగా శనివారం జోగు ఎత్తుట కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్దలు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఎత్తుకుని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి సంప్రదాయబద్ధంగా జోగు ఎత్తారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.అమ్మవారు గ్రామ ప్రజలందరినీ సుఖశాంతులతో కాపాడాలని సంఘం పెద్దలు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ సత్య గౌడ్, ఉపాధ్యక్షుడు కొండా వెంకటేష్ గౌడ్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

## -కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



జిల్లాలో వేసవికాలం నేపథ్యంలో గ్రామాలు,మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. శనివారం జిల్లాలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లయ్ విభాగం అధికారులు, డిఈలు, ఈ ఈ లు , ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించిన రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. పైపులైన్లలో లీకేజీలు లేకుండా ముందస్తు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తాగునీటి సరఫరా కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పైపులైన్లు లీకేజీలు లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి కాలంలో నీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్య ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో విస్తృతంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు..జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మండలాలు గ్రామాల వారీగా ఏమైనా తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాలు మున్సిపాలిటీలో పైపులైన్ల పనితీరు మోటార్ల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలించాలని పేర్కొన్నారు. ఎక్కడైనా తాగునీటి సరఫరాకు సంబంధించిన మరమ్మతు పనులు ఉంటే వెంటనే చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్,ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు,జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## ◆సీఈఓ సుదర్శన్ రెడ్డి






పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి ఆయన అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో ఆశించిన పురోగతి సాధించాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేసేలా జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. బీఎల్వోలకు అవసరమైన శిక్షణ అందించడంతో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవసరమైన శిక్షణ మెటీరియల్‌ను సకాలంలో అందజేయాలని పేర్కొన్నారు. ఎక్కడైనా బీఎల్వో పోస్టులు ఖాళీగా ఉంటే వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫారం6 (కొత్త ఓటరు నమోదు), ఫారం7 (తొలగింపులు), ఫారం8 (సవరణలు) దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై ఇప్పటికే సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ అందించామని వివరించారు. జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై, బూత్ స్థాయి ఏజెంట్ల నియామక ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద గరిష్ట స్థాయిలో మ్యాపింగ్ పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని, బీఎల్వోల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు. ఓటర్ల జాబితాలో పారదర్శకతను పాటిస్తూ, గడువులోగా ప్రక్రియను పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో పెద్దపల్లి రెవిన్యూ డివిజన్ అధికారి గంగయ్య, ఎన్నికల విభాగం సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## ◆జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

చందుర్తి ప్రభాతవార్త:



శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి,గితే అన్నారు, శనివారం చందుర్తి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలన్నారు,ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ (వీపీ ఓ ) వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని కోరారుపోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ లపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా చెక్ పెట్టేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు,ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస్, సిఐ, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ. రమేష్ ఉన్నారు.

# ఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ ఆన్‌సైట్

## -ఎఫ్ఐఆర్ విధానంపై సిపి సమీక్ష

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు విధానం అమలు, అవగాహన పై సీపీ గౌష్ ఆలం శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ విధానం పై కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, బాధితులకు సులభంగా న్యాయం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానం అత్యంత ప్రాముఖ్యమైనదని తెలిపారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, ఇతర బాధితులు పోలీస్ స్టేషన్‌కు రాకుండా వారి నివాసం లేదా సంఘటన స్థలంలోనే ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా వేగవంతమైన న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ విధానంలో భాగంగా, సంఘటన సమాచారం అందిన వెంటనే స్పందించాలని, బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించాలని సీపీ అధికారులకు సూచించారు. ఫిర్యాదుదారుల ప్రారంభ స్టేట్మెంట్‌ను అక్కడికక్కడే నమోదు చేయాలన్నారు.ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు అందించాలని అధికారులకు సూచించారు.మహిళలు , చిన్నారులపై జరిగే నేరాల విషయంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరి అని, అలాగే ప్రతి కేసులో ప్రామాణిక నిర్వహణ విధానం (ఎస్ ఓ పి) లను ఖచ్చితంగా పాటించాలని సీపీ ఆదేశించారు.ఈ సమావేశంలో సీసీఆర్బి ఏసీపీ శ్రీనివాస్ జి, ఇన్‌స్పెక్టర్లు సరిలాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కమిషనరేట్ పరిధిలో ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సీపీ సూచించారు.

# గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### గ్రామ సభలు వార్డు సభల పేరుతో ప్రజాధనం వృధా

### సమస్యలకు పరిష్కారం లేని సభలు ఎందుకు

## -మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంతా సురేష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :



కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ జెడ్పీ చైర్మన్ దావసంత సురేష్ పేర్కొన్నారు .జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామసభలు, వార్డు సభలు ఎందుకోసం, ఎవరి కోసం అని ప్రశ్నించారు.గతంలో ప్రజాపాలన పేరు మీద దరఖాస్తులు తీసుకొని ఒక్కదాని కూడా సమస్యకు పరిష్కారం దొరికిందా అని ఆమె అన్నారు. గ్రామసభలు వార్డు సభలో ప్రభుత్వం ప్రజలకు జవాబు దారితనంగా ఉండాలని, కానీ ఏదో నామమాత్రంగా సభలు నిర్వహించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం ఏ ఒక్క హామీ అయినా అమలు అయిందా అని అన్నారు. బిఆర్ఎస్ హయంలో ఇచ్చిన పెన్షన్లు రుణమాఫీ రైతుబంధు కళ్యాణ లక్ష్మి మొన్న జరిగిన గ్రామసభల్లో చెప్తున్నారన్నారు. ఇచ్చిన హామీలు వందరోజులు అమలు చేస్తా అన్నప్పటికి ఇంతవరకు ఒక్కటి కూడా అమలు కాలేదు అని అన్నారు. గ్రామ సభలు పెట్టడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు వెనుకడుగు వేస్తున్నారని ఎందుకంటే ఒక హామీ కూడా అమలు చేయలేదు ప్రజలకు ఏమి జవాబు చెప్పాలని. మార్పు మార్పు అని రేవంత్ రెడ్డి గెలిపిస్తే తెలంగాణలో ఏం మార్పు వచ్చిందని అన్నారు. ఎంతమంది ఆడబిడ్డలకు మహా లక్ష్మీ పతకం కింద రూ.2500, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారంతో పాటు లక్ష రూపాయలు చెక్కు ఇచ్చారు అని అన్నారు.విద్య భరోసా కింద ఐదు లక్షల పథకం జగిత్యాల నియోజకవర్గం లో ఎంత మంది విద్యార్థులకు అమలైందని అన్నారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరూ కేసీఆర్ కావాలని ఎమ్మెల్యే ని గెలిపించుకుంటే గెలిచిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి కావాలని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు అని అన్నారు..రేవంత్ రెడ్డి కేరళలో ఎన్నికల ప్రచారం చేస్తూ తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాడని చెప్తున్నారని, తెలంగాణలోని కొడంగల్ నియోజకవర్గానికి వచ్చి ఆరు గ్యారంటీలు అమలు చేశాం అని చెప్పే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని దావ వసంత ప్రశ్నించారు.గ్రామసభలో వార్డ్ సభల పేరిట కొత్త నాటకం తెరలేపోయారని, దానివల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని ప్రభుత్వ ధనం వృధా అవుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరరావు దేవేందర్ నాయక్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:*

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్,ఫార్మసీ రూమ్,లేబర్ రూమ్ లను రికార్డులను పరిశీలించడం తో పాటు,ఇండియన్ పబ్లిక్ హెల్త్



స్టాండర్డ్ అసెస్మెంట్ టూల్ ను తనిఖీ చేశారు.తనిఖీ లో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి క్రింది విషయాలపై దిశా నిర్దేశం చేశారు. అందులో 1.ఎ న్ సి డి క్లినిక్ లను పగడ్బందీగా నిర్వహించాలి అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలి, 2.లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలిటీబి వ్యాధి నిర్ధారణ కొరకు ఏ సి ఎఫ్ క్యాంపులు పెట్టి స్పూటర్ క్యాంపులు సేకరించాలి.3.హెచ్ పి వి వాక్సినేషన్ కు అర్హులైన బాలికలను వ్యాక్సిన్ వేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని,సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అభా కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం,హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి,డిక్యూఎంఎ అఖిల్, సూపర్వైజర్ సదానందం ఫార్మసిస్ట్ రాజ శ్రీధర్ రావు,నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ స్థల మార్పిడికి కట్టుబడి ఉన్నాం

### -- వి. ప్రణవ్ బాబు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

వేస్ట్ టు ఎనర్జీ యార్డుతో జనాలతో పాటు, వాటి వ్యర్థాల వల్ల పంట పొలాలకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని, జనావాసాల మధ్య కాకుండా వేరే చోటుకి మార్పిడికి కట్టుబడి ఉన్నామని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజలకు వ్యతిరేకమైన పని చేయదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. డంపింగ్ యార్డును రద్దు చేయాలని



కోరుతూ 13 రోజులుగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ వద్ద నిరసన తెలుపుతున్న శిబిరం ను సందర్శించి ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనావాసాల మధ్య కాకుండా డంపింగ్ యార్డ్ ను వేరే ప్రాంతానికి తరలించడానికి తాను కృషి చేస్తానని అన్నారు. కరీంనగర్ జిల్లాకు ప్రస్తుతం కలెక్టర్ కొత్తగా వచ్చారని, వారి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లామని, అన్ని పార్టీలతో పాటు అన్ని వర్గాల వారిని కలుపుకుని జేఏసీగా ఏర్పాటు చేసుకుని, సమగ్ర నివేదిక తయారు చేసుకుని ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. మంత్రులతో పాటు అవసరమైతే సిఎం దృష్టికి తీసుకెళ్లడానికి ఈ ప్రాంత బిడ్డగా కట్టుబడి ఉన్నామని అన్నారు. డంపింగ్ యార్డ్ విషయమై జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మంత్రులకు ఈ విషయం చెప్పామని, వేరే చోటుకు మార్చడానికి కృషి చేస్తానని అన్నారు. రాజకీయ పార్టీల వలలో చిక్కుకోవద్దని, సమస్య పరిష్కారమే ధ్యేయంగా అందరం కలిసి ముందుకు వెళ్దామని నాయకులందరికి ప్రణవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నా

# గజ్వేల్‌లో.. కేసిఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి..

## అనాగరికం.. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రతిపక్ష పార్టీలో ప్రభుత్వ తప్పుడు విధానాలను ప్రశ్నించిన వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అందులో భాగంగానే శనివారం గజ్వేల్‌లో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ క్యాంపు కార్యాలయంపై అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు దాడిచేయడం అనాగరిక చర్యఅని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారం చేపట్టి ప్రజలకు మొండిచేయి ఇవ్వడంతో ఒక శాసనసభ్యునిగా నేను పలు సందర్భాలలో ప్రశ్నిస్తున్నందుకు ఇప్పటికి నాపై అనేక తప్పుడు కేసులు పెట్టారని, అయిన నేను భయపడనని, ప్రజల కోసం చేస్తున్న పని తన బాధ్యతను గుర్తిచేస్తుందన్నారు. చివరికి తెలంగాణ రాష్ట్రం సాధించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కార్యాలయంపై దాడి చేయడం అంటే రాష్ట్ర ప్రజలపై దాడిచేసినట్టేనని కౌశిక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎప్పటికి సహించరని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని ఇష్టారాజ్యంగా ప్రశ్నించిన వారిని జైలులో పెట్టడానికి కుట్రలు చేస్తున్నదని కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ కరువైపోయిందని ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. గజ్వేల్‌లో పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి దాడికి పాల్పడిన వారిని గుర్తించి అరెస్టు చేయాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి ప్రభుత్వం అండగా నిలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి




అనిచివేతలకు గురిచేసిన వెనక్కి తగ్గబోమని ప్రజల తరుపున పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేసారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

**తక్షణవేం హుజురాబాద్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు రద్దు చేసుకోవాలి..**

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ప్రాణాలను హరించేందుకు కాంగ్రెస్ పార్టీకి ఓట్లువేయలేదనే కక్షతో రెండు జిల్లాల కార్పోరేషన్‌ల చెత్త చెదారాలను, విష పదార్థాలను డంపింగ్ యార్డు పేరిట హుజురాబాద్‌లో ఏర్పాటు చేసి ప్రజలపై కక్ష తీసుకోవడమే రాష్ట్ర ప్రభుత్వం పావులు కదుపుతందని, ప్రాణాలు పనంగానైన పెట్టి డంపింగ్ యార్డు రద్దు చేసుకునేవరకు హుజురాబాద్ ప్రజల పక్షాన తెగించి పోరాడుతామని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తనపై, తన సతీమణిపై, తన అనుచరులపై తప్పుడు కేసులు పెట్టి విచారణల పేరిట నరకయాతనలకు గురిచేస్తుందని ఆయినప్పటికి హుజురాబాద్ ప్రజల కోసం తగ్గేదేలేదని కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు.

## డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా జర్నలిస్టుల నిరసన

### -- తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేత

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష జరిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు మాట్లాడుతూ... అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం అయినా



సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి తప్ప అభివృద్ధి పేరిట ప్రజలకు నష్టం కలిగించే పనులకు పూనుకోవడం మంచిది కాదన్నారు. హుజురాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ వల్ల జల, వాయు, నీటి కాలుష్యం జరిగి ప్రజలకు తీవ్ర నష్టాలు ఉంటాయ న్నారు. కాలుష్యం వల్ల ప్రజలు అనేక వ్యాధుల బారిన పడతారని, సీడ్ బౌల్ గా పేరుందిన హుజురాబాద్ ప్రాంతం కాలుష్యం వల్ల పూర్తిగా నష్టపోతుందన్నారు. సామాజిక బాధ్యతగా జర్నలిస్టులు సైతం దీక్షలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగే అన్ని కార్యక్రమాల్లో జర్నలిస్టులు తమ వంతు బాధ్యతగా పాలు పంచుకుంటున్నామని పలువురు జర్నలిస్టులు అన్నారు. జర్నలిస్టుల నిరసన దీక్షకు మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు లు వేర్వేరుగా వచ్చి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బాధితులు, రైతులు, యువత పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, సీనియర్ పాత్రికేయులు కోరం సుధాకర్ రెడ్డి, పరాంకుశం కిరణ్ కుమార్, గడ్డం ధర్మారెడ్డి, మక్సుద్, నంబి భరణి కుమార్, కేదాసి శ్రీధర్, చిలకమారి సత్యరాజ్, పబ్బ తిరుపతి, యాదగిరి, నరసింహా రెడ్డి, రవీందర్ రెడ్డి, ముష్క శ్రీనివాస్, ఫహీం, ఎడ్ల కుమార్, కేశబోయిన స్వామి, సాగర్, పడాల రమేష్, మచ్చిక చందు, రాజు, బాబు, శ్రీనివాస్, ఇమ్రాన్, జేఏసి నాయకులు ఈశ్వర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రత్నం, కొండల్ రెడ్డి, రామారావు, జనార్ధన్, కవి నాగుల సత్యం గౌడ్, సమ్మయ్య, లక్ష్మణమూర్తి పాల్గొన్నారు. అనంతరం తహాశీల్దార్ నరేందర్ కు వినతి పత్రం అందజేశారు.

## ప్రజలకు చెడు చేస్తే సహించేది లేదు

### -- ఎంపి ఈటల రాజేందర్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి చెడు చేయాలని చూస్తే సహించేది లేదని మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ రద్దు కోసం 13 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ లో డంప్ యార్డ్ పెట్టి ఈ ప్రాంతాన్ని విషతుల్యం చేస్తున్నటువంటి దుర్మార్గపు ఆలోచనకు వ్యతిరేకంగా హుజురాబాద్, దాని పక్కన ఉన్న గ్రామాలు ప్రజలు జేఏసిగా ఏర్పడి మీరు చేస్తున్న ఉద్యమానికి నా సంపూర్ణ మద్దతు అని అన్నారు. నాకు యాక్షన్ రాదు, ఉన్నది ఉన్నట్లు మాట్లాడడమే వస్తుంది, దీక్ష చేస్తున్నారని తెలియగానే నేను తప్పకుండా వస్తా అని అన్నాను.. వచ్చాను... నేను రాజకీయాలు మాట్లాడడానికి రాలేదని, ఏ ప్రభుత్వం ఇచ్చింది... ఇప్పుడున్న ప్రభుత్వం ఏం చేస్తుంది అనే రాజకీయాలు మాట్లాడానికి రాలేదు అని అన్నారు. కొంత మంది లాగా విమర్శించడానికి, సోషల్ మీడియాలో పెట్టుకొని గ్లామర్ పెంచుకోవడం చేయను నేను అని అన్నారు. లక్షల ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ... 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రజలకు అనేక రకాల రోగాలకు కారణమవుతున్న జవహార్ నగర్, బాలాజీ నగర్ డంప్ యార్డ్ కు సజీవ సాక్ష్యం నేనే అని, దానికి వ్యతిరేకంగా ఎంపి అయిన తర్వాత అనేకసార్లు ఉద్యమాలు చేశానని అన్నారు. మీలాగా అక్కడ వారు జేఏసీలు ఏర్పడి కోర్టుకు పోతే దబాయిస్తున్నారని చెప్పి స్వయంగా పార్లమెంట్ సభ్యుడిగా సుప్రీంకోర్టులో నేనే కేసు వేశానని, దాని పైన నేను కొట్లాడుతున్న వారం రోజుల్లో మొత్తం పార్లమెంట్ సభ్యుల బృందం తోటి దానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేయబోతున్నాం అన్నారు. హుజురాబాద్ లోని మొత్తం చెత్తంతా తీసుకొని కరెంటు తయారు చేస్తానని మిషన్లు పెడుతున్నారు, అవి పేరుకే పెడుతున్నారు తప్ప పని చేయవు అని, ఆ మిషన్లు నడుస్తున్నప్పుడు భయంకరమైన శబ్దాలు వస్తాయి, అది మొదలైన తర్వాత పది పదిహేను కిలోమీటర్లలో భూగర్భ జలాలలో చెరువులలో మొత్తం సర్వనాశము అవుతాయని అన్నారు. బోర్లు వేస్తే పచ్చటి నీరు వస్తాయి, వాటితో భోజనం చేసుకోలేము, మొఖాలు కూడా కడుక్కోలేం అని, వాళ్ళు చెప్పే ట్రీట్ మెంట్ ప్లాంట్లు, మోటర్లు నడపరు... అవి శుభ్రం చేయరు... ఆ ప్లాంట్ మొదలైన తర్వాత గాలిలో ఒక రకమైన పురుగులు ఏర్పడతాయని, అవి మనిషి ఒంటి పైన పాకితే దద్దులు వస్తాయి అని అన్నారు. బాలాజీ నగర్ లో పేదలు పడుతున్న ఇబ్బందులు ప్రత్యక్షంగా చూశానని అన్నారు. నంగనాచి మాటలు మాట్లాడకండి, మొసలి కన్నీరు కార్చవద్దు అని అన్నారు. నేను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలోనే జీవో వచ్చింది అంటున్నారు, నాకు డ్రామాలు చేయడం రాదు, ప్రజల వైపు ఉంటా, ఇక్కడి వారికి చేతకాకపోతే.. ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తా... దీని సంగతి ఏంటో తేల్చుకుంటా అని సవాల్ విసిరారు. ఈటల పుట్టుకనే ఉద్యమాల పుట్టుక... ఈటల అంటేనే చైతన్యం... ఈటల రాజేందర్ ఎవరికి భయపడడు అని అన్నారు. ఈ ఉద్యమంలో మీ వెంట క్రియాశీలకంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సింగరేణిలో మెడికల్ బోర్డు కొనసాగించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డు యధావిధిగా కొనసాగించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. జీడీకే నెం. 2తి గనిపై శనివారం ఉదయం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంఘం అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, గతంలో మాదిరిగా నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం మెడికల్ బోర్డు నిర్వహణ నిలిచిపోవడంతో కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని అన్నారు. మెడికల్ బోర్డులో అనర్హులుగా తేలిన కార్మికుల వారసులకు సంస్థ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి వెంటనే ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంగా మెడికల్ బోర్డు కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇక రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన విద్యుత్తు, బొగ్గు బకాయిలను తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన విద్యుత్ సంస్థలు, అలాగే నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ తదితర సంస్థల నుంచి రావలసిన రూ.51,149 కోట్ల బకాయిలను యుద్ధ ప్రాతిపదికన వసూలు చేయాలని అన్నారు. ఈ సమావేశం తాట్ల లక్ష్మయ్య ఆధ్వర్యంలో, కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో మాదాసు రవీందర్, సంగాని సాంబయ్య, ఎల్లావుల కోటయ్య, బోడకుంట రాజేశం, ఆరెల్లి శ్రీకాంత్, పుప్పాల నాగేంద్రప్రసాద్, పల్లె రవీందర్, కుమ్మరి నాగేష్, చీకట్ల మల్లేశం, మేడ అజయ్ కుమార్, వేముల శ్రీనివాస్, పింగిలి అజయ్ కుమార్, చిగురు లక్ష్మణ్, గొడుగు సమ్మయ్య, దేవునూరి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల మెరుపు తనిఖీలు

### ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో భారీ నాకాబందీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు గోదావరిఖని నగరంలో పోలీసులు శనివారం ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో సిఐ ఇంద్రసేన రెడ్డి, ఎసఐ రమేష్ బృందాలు జి ఎం ఆఫీస్, 5 ఇంక్లైన్ చౌరస్తా, అడ్డగుంటపల్లి ప్రాంతాలలో నాకాబందీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదార్థాల కట్టడి, అనుమానిత వ్యక్తుల కదలికలను నిరోధించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణా జరగకుండా, దొంగతనాలు మరియు చైన్ స్నాచింగ్‌ల వంటి నేరాలను అరికట్టడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తనిఖీల్లో భాగంగా వాహనదారుల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు, డ్రైవింగ్ లైసెన్సులు, ఇన్సూరెన్స్ మరియు పొల్యూషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ మరియు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వాహనదారులకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన ఏసీపీ ఎం. రమేష్, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇలాంటి నాకాబందీ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య వారోత్సవాలను విజయవంతం చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో "సమగ్ర ఆరోగ్యం విజ్ఞానంతో ముందుకు" అనే థీమ్‌తో ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 6న ఫుడ్ సేఫ్టీ డే సందర్భంగా ఉదయం 7 గంటలకు ఐటీఐ నుండి జిల్లా ఆసుపత్రి వరకు 'ఈట్ రైట్ వాకథాన' నిర్వహిస్తామన్నారు. అదే రోజు మధ్యాహ్నం కలెక్టరేట్ ఆవరణలో ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా ఉంటుందని వివరించారు. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్, జిల్లా ఆసుపత్రిలో సి ఆర్మ్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 8న సురక్షిత మాతృత్వ దినోత్సవం, 9న ఎయిడ్స్ అవగాహన, 10న ఆయుష్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వైద్య శిబిరాలు, యోగా ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఏప్రిల్ 11న డ్రగ్స్ నియంత్రణ దినోత్సవం నిర్వహించి మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన

### జీడీకే-2 గనిలో ఉద్యోగులకు వైద్యుల సూచనలు

### వడదెబ్బ నివారణపై కీలక మార్గదర్శకాలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం ఆర్.జి-1 ఏరియా ప్రజా సంబంధాల విభాగం ఆధ్వర్యంలో వేసవి కాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్.జి-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు రామగుండం ఏరియా ఆసుపత్రి ఏసీఎంఓ డాక్టర్ అంబికా ఆధ్వర్యంలో జీడీకే-2 ఇంక్లైన్ గని వద్ద ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య అధికారి డాక్టర్ కె. పద్మ ఉద్యోగులకు ఎండాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకునే విధానాలపై వివరణ ఇచ్చారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ వచ్చినప్పుడు ఇవ్వాల్సిన ప్రథమ చికిత్స గురించి ఆమె వివరించారు. వేసవికాలంలో శరీరానికి తగినంత నీరు తీసుకోవడం ఎంతో ముఖ్యమని, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రవాలను తరచూ సేవించాలని సూచించారు. ఎండలో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు టోపీ, తలపాగా లేదా గొడుగు ఉపయోగించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వేసవికాలంలో శీతల పానీయాలు మరియు మద్యపానానికి దూరంగా ఉండాలని, తాజా పండ్లు, కూరగాయలు, బీన్స్ వంటి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ధూమపానం మరియు మద్యపానం ఆరోగ్యానికి హానికరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ షేక్ అల్లావుద్దీన్, అదనపు మేనేజర్ జాన్సన్, డిప్యూటీ ఎస్ఈ జి. కుమారస్వామి, సంక్షేమ అధికారి డి. గణేష్, పొన్నాల వెంకటయ్య, సనా జలపతి పిట్ సెక్రెటరీతో పాటు ఇతర అధికారులు, సూపర్వైజర్లు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సేవలందించే సిబ్బందికి స్టార్ పెర్ఫార్మర్ అవార్డులు

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పకడ్బందీగా సేవలందించే సిబ్బందికి స్టార్ పెర్ఫార్మర్ అవార్డులు అందజేస్తున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి పురస్కారాలు ప్రధానం చేశారు. ఏప్రిల్ నెలకు గాను ఫార్మాసిస్ట్ జి కవిత, ఆప్టోమెట్రిస్ట్ ఎస్ శైలజ తమ విధుల్లో ప్రత్యేక నైపుణ్యం కనబరిచినందుకు స్టార్ పెర్ఫార్మర్ అవార్డుకు ఎంపికయ్యారని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ వివరించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బంది పనితీరును మెరుగుపరిచేందుకు ప్రతి నెల ఈ అవార్డులను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్‌తో పాటు ఆరఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఆసుపత్రి సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ కోరారు.

## మహనీయుల జయంతోత్సవాలను విజయవంతం చేయాలి

### జయంతి ఉత్సవాల కమిటీ ఛైర్మన్‌లు రాజేందర్, బాపయ్య

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలం పోత్కపెల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావరణలో పెద్దపల్లి జిల్లా కేంద్రం లో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14న డా. బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఒక పండు గలా ఘనంగా నిర్వహించుకుందామని పెద్దపల్లి జిల్లా జయంతోత్సవాల కమిటీ పిలుపునిచ్చింది శనివారం పోత్కపెల్లి లో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా నుంచి కోలాటం, డప్పు చప్పుడులతో అంబేద్కర్, జగ్జీవన్రామ్ విగ్రహల వరకు భారీ ర్యాలీ నిర్వ హిస్తున్నామని తెలిపారు. ప్రతి పల్లె నుంచి ఆయా రోజుల్లో జిల్లా కేంద్రం లో నిర్వహించే వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములై, ఘన నివాళి అర్పించాలని కోరారు. వివిధ ప్రజాసంఘాల నేతలు, సర్పంచ్ లు, కౌన్సి లర్లు, కార్పొరేటర్న్, వివిధ రాజకీయ పార్టీల నేతలు హజరై వారిని సర్మిం చుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయర మణరావు, మంత్రులు అల్లూరి లక్ష్మణ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు సైతం హా జరు కావాలని జయంతోత్సవ కమిటీ తరుపున ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ ఛైర్మెన్ అంబాల రాజేందర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఛైర్మన్ మామిడిపెల్లి బాపయ్య,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానన్దద, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్ యాదవ్,శనిగరం కుమార్ ,కుక్క అశోక్, బొంకూరి నరేందర్, కుక్క శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహణ

గోదావరిఖని ,ప్రభాతవార్త:

గోదావరిఖని స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వై. ప్రసాద్, డాక్టర్ చెరుకు రవి, డాక్టర్ సుధా, డాక్టర్ అంబిక, రమ్య, శ్రీ జ్యోతి తదితరులు పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై. ప్రసాద్ మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర్యోద్యమంలో చేసిన సేవలు, అలాగే దేశ ఉప ప్రధానిగా చేసిన కృషిని కొనియాడారు. దేశంలోని అణగారిన వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. ఈ సందర్భంగా "స్వాతంత్ర్యోద్యమంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఎంబీఏ విద్యార్థి జి. దయాకర్ ప్రథమ బహుమతి, రూబెన్ ద్వితీయ బహుమతి, జె. శ్రీ వర్ష తృతీయ బహుమతి సాధించారు. కార్యక్రమంలో ఎంబీఏ, ఎం.కామ్, ఎంసీఏ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులు భవిష్యత్తులో దేశం తరఫున అంతర్జాతీయ వేదికలపై ప్రాతినిధ్యం వహించాలి

### జిల్లా విద్యాధికారి జి శారద



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విద్యార్థులు భవిష్యత్తులో దేశం తరఫున అంతర్జాతీయ వేదికలపై ప్రాతినిధ్యం వహించాలని జిల్లా విద్యాధికారి జి శారద ఆకాంక్షి ంచారు. శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ సోషల్ ఫోరమ్ సహకారంతో తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సెషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జి శారద మాట్లాడుతూ జిల్లాలోని 11 పీఎం శ్రీ పాఠశాలల నుంచి 38 మంది విద్యార్థులు వివిధ దేశాల ప్రతినిధులుగా పాల్గొని అంతర్జాతీయ అంశాలపై తమ అభిప్రాయాలను ప్రతిపాదించారని తెలిపారు. బాలల హక్కులు, నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై విద్యార్థులు తమ వాణిని వినిపించారని జిల్లా విద్యాధికారి జి శారద పేర్కొన్నారు. విద్యార్థులు సివిల్ సర్వీసుల్లో చేరి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ పోటీల్లో అప్పన్నపేటకు చెందిన సిహెచ్ కీర్తి మొదటి బహుమతి, లింగాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థి బి అద్వైత్ రెండో బహుమతి, అప్పన్నపేటకు చెందిన టి రిషిత మూడో బహుమతి సాధించారని జిల్లా విద్యాధికారి జి శారద వెల్లడించారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం షేక్, మండల ఎంఎన్ ఓ ఆగయ్య, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, సోషల్ ఫోరమ్ ప్రతినిధులు మార రమేష్, లింగం శ్రీనివాస్, గడ్డం రాజనర్సు, కొండం శ్రీనివాసరెడ్డి, వనపర్తి అంజయ్య, మూల శ్రీనివాస్, పుల్లూరి అంజయ్య, ఎం కుమారస్వామి, ఎం దేవరాజు, ఎన్ రాజేశం పాల్గొన్నారు.

## జెసిబి సహాయం తో పిచ్చి మొక్కలు తొలగింపు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో రోడుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను గ్రామ సర్పంచ్ సుంకర మహేందర్ ఆధ్వర్యంలో శనివారం తొలగించారు. గ్రామంలోని రోడుకు ఇరువైపులా తుమ్మ చెట్లు పిచ్చి మొక్కలు పెరగడంతో వాహనదారులు, బాట సారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆర్ జి 1 జిఎం లలిత్ కుమార్ దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి జెసిబి ని పంపడం జరిగింది. జిఎం చొరవతో జెసిబి తో గ్రామంలో రోడు కు ఇరువైపులా ఉన్న తుమ్మ చెట్లు, చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ కు గ్రామ పాలకవర్గం తరుపున సర్పంచ్ మహేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసినేని వినోదసత్యనారాయణ, వార్డుసభ్యులు గోశిక విజయ్,గోశిక నరసయ్య, సందీప్, శ్రీనివాస్, మల్లత్యదితరులున్నారు.

## ప్రాచీన కళ...సాధనాసుర విద్య ప్రదర్శన

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శనలు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శనివారం సాధనాసురులు తమ విద్యను ప్రదర్శించారు. గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు కట్టేకొల్ల  సంపత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు సాధనాసుర కళాకారులకు రూ: 1500 ల ఆర్థిక సాయం అందించారు. వీణవంక మండలం చల్లూరి గ్రామానికి చెందిన 8 మంది సాధనసురులు తమ ప్రదర్శనను కొనసాగించారు. గంజి సింహాద్రి, చెన్నూరి రాజయ్య, పసునూరి చంద్రయ్య, గంజి సమ్మయ్య, గంజి రజనీకాంత్, గంజి కిషన్, ఆడెపు నరేష్, చింతకింది మనోహర్ తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు. కర్ర సాము, ముక్కుల నుండి నీరు తీయడం, నెత్తిపై పొయ్యి పెట్టుకోవడము, నీటి నుండి పసుపు తీయడం, రాళ్ల విగ్రహాలను తీయడం వంటి సాధనాసుర ప్రదర్శనలు నిర్వహించారు. తమ వంశస్తుల నుండి ఈ కళ తమకు అబ్బడం జరిగిందని కళాకారులు తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఈ గ్రామాలలో తమ సాధనాసుర కళ ప్రదర్శన నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కోశాధికారి, కట్టేకోల మల్లేశ్, బుదారపు రాజు, కట్టేకోల ఓదెలు, తుల రాయమల్లు, కట్టేకోల మహేశ్, గుడ్ల రమేష్, కట్టేకోల శేఖర్, గుడెల్లి కిరణ్, బుదారపు బాపు, బుదారపు చంద్రయ్య, సుంక రాజయ్య మేస్త్రీ, కట్కూరి శంకర్, కట్టేకోల బన్నీ, కొరండ్ల సన్నీ, రెమ్మ సతీష్, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసారు

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

ప్రభాతవార్త కోనరావుపేట

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని కొనరావుపేట సర్పంచ్ మస్కూరి కాశిరామ్ అన్నారు శనివారం మండల కేంద్రం లో 83 లక్షల ఎం ఆర్ జి ఎస్ నిధులతో గోదాంరోడ్ సిసి రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను పేద ప్రజలకు అందించిందని  గత ప్రభుత్వంలో చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు ఈ నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జింక రేవతి  మార్కెట్ డైరెక్టర్ మేకల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ శంకర్ గౌడ్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహచారి  వార్డు సభ్యులు నాయకులు రాస రవి దుర్ల నారాయణ ఎల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలోని భూములకు ఎలాంటి పట్టాలు ఇవ్వద్దు



ప్రభాతవార్త కోనరావుపేట

మండలం సుద్దాల ఎస్సీ కాలనీలోని జమ్మి చెట్టు వద్ద ఉన్న భూములు కొంతమంది పట్టాలు చేసుకోవాలని చూస్తున్నారని వాటికి ఎలాంటి పట్టాలు ఇవ్వద్దని సుద్దాల సర్పంచ్ కొంటెల్లి నాగరాజు కోరారు. శనివారం తహసిల్దార్ వరలక్ష్మికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సుద్దాల బస్టాండ్ ఆవరణలోని జమ్మి చెట్టు వద్ద ఉన్న ప్రభుత్వ భూములు కొంతమంది తప్పుడు ధ్రువపత్రాలను సమర్పించి పట్టాలు చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు సర్వే నంబర్ 300,231,232 గల భూములకు ఎలాంటి అనుమతులు ఇవ్వద్దని కోరారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు ఎర్రబెల్లి నాగరాజు, కచ్చకాయల మహేష్, బుర్ర రమేష్, ఉప్పుల గంగయ్య, ఎర్రబెల్లి విజయ్, సాయి, వంశీ, కనక సిద్ధిరాజు తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ఎంపీ నిధులు

బిజెపి పార్టీ మండల అధ్యక్షులు విజేందర్

చందుర్తి ప్రభాతవార్త



గ్రామాలను అభివృద్ధికి ఎంపీ నిధులను వినియోగిస్తున్నట్లు చందర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మోకిలే విజేందర్ అన్నారు,చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఎంపీ నిధులు రెండు లక్షలు మంజూరు  కాగా ఇట్టి  నిధులతో గౌడ సంఘం వద్ద బోరుకు శనివారం భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్  సహకారంతో గ్రామాల అభివృద్ధితోపాటు ఇతరత్రాభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు, అలాగే చందుర్తి సనుగుల గ్రామాలకు కూడా  బోర్ మోటార్ మంజూరైనట్లు తెలిపారు, నిధుల మంజూరుకు కృషి చేసిన  జిల్లా అధ్యక్షులురెడ్డబోయని గోపి,వేములవాడ అసెంబ్లీ ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి చేన్నమనేని వికాస్ రావు,బిజెపి సీనియర్ నాయకులు అల్లాడి రమేష్జిల్లా ఉపాధ్యక్షులు మార్తసత్తయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ లకు విజేందర్ గౌడ సంఘ సభ్యులు  కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం సత్తయ్య  గ్రామ సర్పంచ్ అసనిపర్తి శోభారాణి, ఉప సర్పంచ్  జలంధర్  బిజెపి నాయకులు పోశెట్టి రాకేష్,  కుసుంబ లింగారావు, బద్దం తిరుమలరెడ్డి, మోత్కుపల్లి రాజశేఖర్, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, బోర్ గాయ కమలాకర్, గోస్కుల కమలాకర్, సురేష్, దేవయ్య తదితరులు  పాల్గొన్నారు.

## నిరుపేదల కలలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ గృహాలు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త:



నిరుపేదల కలలను ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ లతో సాకారం చేస్తున్నాయని,  నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇస్తామని,పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..చందుర్తి మండలం కొత్తపేట  గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశల కార్యక్రమాన్ని శనివారం  నిర్వహించారు..ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే  మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయడమే  ప్రజాప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మిగిలిపోయిన నిరుపేదలందరికీ దశలవారీగా గృహాలను అందిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి సర్పంచులు గండి నారాయణ, మోహన్, ఎంపీడీవో రాధ నాయకులు గొట్టే ప్రభాకర్, గంగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పారిశ్రామిక సందర్శన



వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

వేములవాడ పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం కరీంనగర్‌లో పారిశ్రామిక సందర్శన  నిర్వహించారు. పాఠశాలలోని ఖిటూరిజం అండ్ హాస్పిటాలిటీఖి, ఖిహెల్త్‌కేర్ఖి విభాగాల అభ్యాసంలో భాగంగా విద్యార్థులు కరీంనగర్‌లోని ప్రముఖ శ్వేత హోటల్‌తో పాటు చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా శ్వేత హోటల్‌లో మేనేజ్‌మెంట్ విధానాలు, అతిథి మర్యాదలు, నిర్వహణ తీరును విద్యార్థులు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ కాలేజీ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి, వైద్య సేవలు మరియు ఆరోగ్య రంగంలోని మెళకువలను అవగాహన చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ.. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ఇలాంటి ప్రత్యక్ష పర్యటనల ద్వారా వృత్తి విద్యా రంగాలపై పూర్తి అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఉపాధ్యాయులు రవీందర్, సలాం, హమీద్, దివ్య, రోహిణి, శ్రీలత మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## కేంద్ర నిధులతో తుంగూర్ అభివృద్ధికి బాటలు

3 లక్షల సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్  బీజేపీ నేతలు

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి  ప్రత్యేక చొరవతో, ఎంపీ ల్యాండ్ నిధుల నుండి మంజూరైన 3 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను శనివారం గ్రామంలో ఘనంగా ప్రారంభించారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంపీ అరవింద్ ధర్మపురి  అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని,వారి కృషితోనే నిధుల మంజూరు అయయని అందులో భాగంగానే తుంగూర్ గ్రామానికి ఈ నిధులు కేటాయించారని బిజెపి మండల అధ్యక్షుడు ఆడేపు నర్సయ్య కొనియాడారు. బిజెపి ప్రభుత్వం అందిస్తున్న ఈ నిధులతో గ్రామంలోని అంతర్గత రహదారులు మెరుగుపడతాయని, ప్రజల రవాణా కష్టాలు తీరుతాయని భవిష్యత్తులో మరిన్ని రహదారుల నిర్మాణానికి కృషి చేస్తామని హర్షం వ్యక్తం చేశారు.ఈ అభివృద్ధి పనులను తుంగూర్ సర్పంచ్ రాజా గోపాల్ రావు, బీజేపీ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎంపీ  నిధులతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని పనుల నాణ్యతలో రాజీ పడకుండా త్వరగా పూర్తి చేపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కందేనకుంట సర్పంచ్ కోమిరే నర్సయ్య,కోమన్ పల్లి సర్పంచ్ సిపతి స్వాతి రమేష్,మండల ఉపాధ్యక్షులు గర్షకుర్తి రమేష్, ప్రధాన కార్యదర్శి బండారి రవి,బూత్ అధ్యక్షులు ఉయ్యాలా స్వామి, ఉప సర్పంచ్ శీలం లింగన్న, వార్డు సభ్యులు , బండారి తిరుపతి, గ్రామస్తులు మ్యాడా శ్రీను, దోసారపు బుచ్చన్న, లక్కకుల వెంకటేష్, బర్ల శ్రీనివాస్ కంది విజయ్, కంది నరేష్, కోమల్ల గంగన్న, మ్యాడా శ్రీను, ఆడెపు అజయ్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

